# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 215 మంగళవారం 14- 04 - 2026 పేజిలు : 4 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



**రిపోర్టర్లు కావలెను**

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

**98497 07349**



**ముఖ్య ప్రకటనలు**

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.
ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: **98497 07349**




# మెడి 'కిల్' స్టోర్స్..!

- మెడికల్ స్టోర్స్‌ల్లో కానరాని క్వాలిఫైడ్ పర్సన్స్..!
- అవగాహన లేని వ్యక్తులతో మందుల విక్రయాలు
- యజమానులదే ఇష్టారాజ్యం
- ప్రిస్క్రిప్షన్ లేకుండానే అమ్మకాలు
- రోగుల ప్రాణాలతో చెలగాటం
- ఉమ్మడి జిల్లాలో పట్టించుకోని ఔషధ నియంత్రణ అధికారులు

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో :**
ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మెడికల్ షాపు యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.
వారి దోపిడీకి అంతేలేకుండా పోతోందన్న విమర్శలు ఉన్నాయి. కాలంచెల్లిన మందులను వినియోగదారులకు అంటగడుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు. జనరిక్ మందులు ఇచ్చి బ్రాండెడ్ మందుల ధరలను వసూలు చేస్తున్నారు. ఔషధ నియంత్రణ అధికారుల పర్యవేక్షణ లోపంతో మెడికల్ షాపు యజమానులు రోగుల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు.





**ప్రిస్క్రిప్షన్ లేకుండానే..**
పల్నాడు, గుంటూరు జిల్లాలలోని అన్ని మెడికల్ షాపుల్లో దాదాపు డాక్టర్ రాసే ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులూ అమ్మేస్తున్నారు. తలనొప్పి, జ్వరం, కడుపు నొప్పి, ఒళ్లు నొప్పులు, నిద్ర పట్టకపోవడం నుంచి ఇన్‌ఫెక్షన్ లాంటి అనారోగ్య సమస్యలకైనా, గ్యాస్ట్రిక్ సమస్యలు, కార్డియాలజీ, సైక్రియాట్రిక్, న్యూరాలజీ, యూరాలజీ, బ్రెయిన్ స్ట్రోక్, డయాబెటిక్, బీపీ, థైరాయిడ్, యూరిన్ ఇన్ఫెక్షన్ ఇలా ఏ సమస్యకైనా మెడికల్ స్టోర్స్ యజమానులు మందులు ఇచ్చేస్తున్నారు. ఈ తరహా మెడిసిన్స్ ను డాక్టర్ రాసిస్తేనే రోగికి ఇవ్వాలి. కానీ మెడికల్ షాపుల్లో ఆ నిబంధనలు పాటించడం లేదు.

**రిజిస్టర్డ్ ఫార్మసిస్టులెక్కడ..?**
నిబంధనల ప్రకారం మెడికల్ షాపులో రిజిస్టర్డ్ ఫార్మాసిస్ట్ ఉండాలి. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే మందులు ఇవ్వాలి. అయితే ఉమ్మడి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో మెడికల్ షాపుల నిర్వాహకులు నిబంధలను పాటించడం లేదని తెలుస్తోంది. డాక్టర్ ప్రిస్క్రిప్షన్

2లో

## ఆ ప్రాంతంలోకి వస్తే నాశనమే..
## ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్..



అమెరికా–ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరుకున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా ఇరాన్‌కు మరో కఠిన హెచ్చరిక జారీ చేశారు. భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 7:30 గంటల నుంచి హోర్ముజ్ దిగ్బంధనం ప్రారంభమైందని తెలిపారు. ఇరాన్ ఓడ రేవుల వైపు వెళ్లే అన్ని నౌకలను అమెరికా సైన్యం అడ్డుకుంటోంది. ఇందుకోసం అమెరికా నౌకాదళం భారీగా దళాలను మోహరించింది ఇరాన్ పోర్ట్‌లకు వెళ్లే, బయటకు వచ్చే అన్ని నౌకలను అడ్డుకుంటామని అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. అలాగే ఇరానేతర పోర్టులకు వెళ్లి, వచ్చే వాటికి అంతగా ఆటంకాలు కలిగించబోమని తెలిపింది. అమెరికా విధించిన దిగ్బంధనం వైపు వచ్చే ఇరాన్ నౌకలను నాశనం చేస్తామని ట్రంప్ వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌కు చెందిన 158 నౌకలను అమెరికా దళాలు పూర్తిగా ధ్వంసం చేశాయని ట్రంప్ తెలిపారు. అవి ఇప్పుడు సముద్ర గర్భంలో ఉన్నాయన్నారు ఇరాన్ వద్ద ఉన్న ఫాస్ట్ అటాక్ షిప్స్‌ను ఇప్పటివరకు అమెరికా లక్ష్యంగా చేసుకోలేదనిటిని పెద్ద ముప్పుగా తాము భావించడం లేదని అన్నారు. ఒకవేళ అవి అమెరికా విధించిన దిగ్బంధనం వైపు వస్తే నాశనం చేస్తామన్నారు. కాగా, తమ ఓడరేవులను దిగ్బంధిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఇరాన్ ఇప్పటికే హెచ్చరించింది. తాము గల్ఫ్ దేశాల ఓడరేవులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తామని తెలిపింది. ఈ నేపథ్యంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి.



## 21వ శతాబ్దం మహిళలదే..
## కొత్త చరిత్రను లిఖించనున్నాం: మోదీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మహిళా రిజర్వేషన్ చట్టంతో (నారీ శక్తి వందన్ అధినియం) ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోందని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సముచిత స్థానం కల్పించనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారంనాడు నిర్వహించిన 'నారీ శక్తి వందన్ సమ్మేళన్' కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు.
పాలనలో మహిళల భాగస్వామ్యానికి పెద్దపీట వేయడం

2లో

### ఏపీలో ఇకపై 'నిధి' పోర్టల్ ద్వారానే పెన్షన్ ప్రాసెసింగ్..

# కీలక ఉత్తర్వులు జారీ!

**అమరావతి, ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ల మంజూరు ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు, జాప్యాన్ని తగ్గించేందుకు మరో కీలక అడుగు వేసింది. ఇకపై రాష్ట్రంలోని అన్ని రకాల పెన్షన్ కేసులను నిధి పోర్టల్ ద్వారా మాత్రమే ప్రాసెస్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఫిజికల్ అప్లికేషన్లకు స్వస్తి చెప్పి, మే 1 నుంచి ఈ కొత్త రూల్ అమలు చేయబోతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న కాగితపు దరఖాస్తుల విధానానికి ప్రభుత్వం గడువు విధించింది. ఏప్రిల్ 30, 2026 వరకు అందిన ఫిజికల్ పెన్షన్ ప్రపోజల్స్‌ను మాత్రమే అధికారులు అంగీకరిస్తారు.



మే 1, 2026 నుంచి ఎటువంటి పేపర్ అప్లికేషన్లను స్వీకరించబోమని ప్రభుత్వం చెప్పింది. ఆ తేదీ తర్వాత వచ్చే పెన్షన్

2లో



## సింహాచలం చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన హోం మంత్రి అనిత

**విశాఖపట్నం:ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ నెల 20న జరగనున్న అప్పన్న స్వామివారి చందనోత్సవం ఏర్పాట్లను హోంమంత్రి పరిశీలించారు. భక్తులకు

2లో

# మెడి"కిల్" స్టోర్స్.!

లేకుండా మందులు ఇచ్చేస్తున్నారు. ఫార్మసీ కౌన్సిల్ సర్టిఫికెట్ ఇచ్చిన డి–ఫార్మసీ/ బీ–ఫార్మసీ అభ్యర్థులు లేకుండా మందులు అమ్మకూడదని నిబంధన కూడా మెడికల్ షాపు యజమానులు పట్టించుకోవడం లేదు. మెడికల్ షాపులకు అనుమతిచ్చే సమయంలో డ్రగ్ అధికారులు ఫార్మాసిస్టు ఉన్నదీ లేనిది పరిశీలించుకోవాలి. ఏరియా డ్రగ్? ఇన్‌స్పెక్టర్లు ఈ బాధ్యత నిర్వర్తించాలి. కానీ ఎక్కడా కానరావడం లేదు.

**కానరాని క్వాలిఫైడ్ పర్సన్స్..**

గుంటూరు జిల్లా, పల్నాడు జిల్లా ల్లో అధికంగా మెడికల్ షాపుల్లో క్వాలిఫైడ్ పర్సన్స్ కానరావడం లేదు. తక్కువ వేతనంతో యువతీ, యువకులకు పనిలో పెట్టుకుంటున్నారు. మెడిసిన్‌పై పరిజ్ఞానం లేని వ్యక్తులతో మందులు విక్రయిస్తున్నారు. ఇదీ ప్రమాదకరమని తెలిసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. జనరిక్, నాన్ జనరిక్ అనే తేడా లేకుండా షాపుల నిర్వాహకులు ఔషధ కంపెనీలతో పర్సంటేజీలు మాట్లాడుకొని వైద్యులతో కుమ్మక్కై ప్రజలను నిలువుదోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా డ్రగ్ కంట్రోల్ ఉన్నతాధికారులు స్పందించి ఆసుపత్రులపై దాడులు చేసి, నిజానిజాలు తెలుసుకుని తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## 21వ శతాబ్దం మహిళలదే.. కొత్త చరిత్రను లిఖించనున్నాం: మోదీ

ద్వారా దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న నిరీక్షణకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలతో తెరపడనుందని మోదీ ప్రకటించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు అంకితమని అన్నారు. 21వ శతాబ్దం మహిళలదేనని, మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో చిరకాల స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం, సామాజిక న్యాయం సాకారమవుతుందని పేర్కొన్నారు.'మహిళా సాధికారతా బిల్లును ఎట్టి పరిస్థితుల్లోనూ 2029 నుంచి అమలు చేయాలనే ఏకగ్రీవ డిమాండ్ ఉంది. 2029 గడువును దృష్టిలో ఉంచుని దీనిపై సమగ్ర చర్చను ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో చేపట్టనున్నాం' అని మోదీ తెలిపారు. పరస్పర సహకారం, పార్టిసిపేషన్‌తో ఈ పని నిర్వహించాలని తమ అభిమతమని, ఈసారి కూడా ప్రతి ఒక్కరి సమష్టి కృషితో సభాగౌరవం సమున్నత శిఖరాలకు చేరుకోబోతుందని అన్నారు. ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకూ మూడు రోజుల పాటు మహిళా రిజర్వేషన్ బిల్లుతో ముడిపడిన సవరణలపై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశమవుతోంది. 20029 నుంచి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలను కచ్చితంగా మహిళా రిజర్వేషన్లతో నిర్వహించుకుందామని ప్రధాని ఇప్పటికే పిలుపునిచ్చారు. ఇందుకోసం రాజకీయ పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి సవరణ బిల్లులను ఆమోదించాలని వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభాపక్ష నాయకులకు మోదీ లేఖ రాశారు. దేశ మహిళల అభ్యున్నతి కోసం ప్రత్యేక పార్లమెంటు సమావేశంలో ఎంపీలంతా ఏకమై మాట్లాడాలని, చరిత్రాత్మక మార్పునకు నాంది పలకాలని ఆ లేఖలో కోరారు.

## ఏపీలో ఇకపై 'నిధి' పోర్టల్ ద్వారానే పెన్షన్ ప్రాసెసింగ్.. కీలక ఉత్తర్వులు జారీ!

దరఖాస్తులన్నీ తప్పనిసరిగా నిధి పోర్టల్ ద్వారానే ఆన్‌లైన్‌లో సమర్పించాల్సి ఉంటుంది. వివిధ శాఖల్లో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న ఫిజికల్ దరఖాస్తులన్నింటినీ ఏప్రిల్ 30లోపు సంబంధిత కార్యాలయాలకు సమర్పించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. పెన్షన్ ప్రాసెసింగ్‌లో వేగం పెంచడమే లక్ష్యంగా తెచ్చిన ఈ డిజిటల్ విధానం వల్ల పలు ప్రయోజనాలు ఉన్నాయి. ఫైల్ ఏ స్టేజ్‌లో ఉందో అభ్యర్థులు ఆన్‌లైన్‌లోనే తెలుసుకోవచ్చు. కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, డిజిటల్ పద్ధతిలో వేగంగా ఆమోదం పొందే అవకాశం ఉంటుంది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు సేవలు అందుతాయి. ఈ కొత్త విధానంపై అన్ని ప్రభుత్వ శాఖల అధిపతులకు, జిల్లా అధికారులకు ప్రభుత్వం కీలక సూచనలు చేసింది. ఉద్యోగులు పదవీ విరమణ పొందే ముందే వారి పెన్షన్ పేపర్లను నిధి పోర్టల్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వేలాది మంది రిటైర్డ్ ఉద్యోగులకు, పెన్షనర్లకు మేలు చేకూరనుంది. పెన్షన్ మంజూరులో ఎదురయ్యే సాంకేతిక ఇబ్బందులను తొలగించి, సిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం.

## సింహాచలం చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన హోం మంత్రి అనిత

ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు, పార్కింగ్, ట్రాఫిక్ నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. అలాగే అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు బృందాలు ఆలయం వద్ద సిద్ధంగా ఉండాలని సూచించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పర్యవేక్షణ జరగాలని, అవసరమైతే టెక్నాలజీ వినియోగించాలన్నారు. భక్తుల కోసం పెద్ద ఎత్తున ాూా ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. చందనోత్సవం ఒక అపురూపమైన ఘట్టమని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భక్తులు స్వామివారి నిజరూప దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివస్తారని చెప్పారు. గత సంవత్సరం సుమారు 1.2 లక్షల మంది భక్తులు హాజరయ్యారని, ఈసారి సుమారు 2 లక్షల మంది వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని పది చోట్ల మెడికల్ క్యాంపులు, తాగునీరు, మజ్జిగ వంటి సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తెల్లవారుజామున 3 గంటల నుంచి దర్శనాలు ప్రారంభమవుతాయని, అంతరాలయ దర్శనాలు ఉదయం 5 గంటల వరకు మాత్రమే ఉంటాయని వెల్లడించారు.

# చలివేంద్రాలను ప్రారంభించిన శాసనసభ్యులు కన్నా





**సత్తెనపల్లి నియోజకవర్గం** సత్తెనపల్లి పట్టణం తాలూకా సెంటర్ నందు సత్తెనపల్లి పట్టణ పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం తాలూకా సెంటర్లో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రం ప్రారంభించిన.సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. కన్నా లక్ష్మీనారాయణ.

## అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి: సి పి ఐ జిల్లా కార్యదర్శి తన్నీరు

**వేటపాలెం, ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్):** వేటపాలెం మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి ఆర్డీవో, తహసిల్దార్ సమక్షంలో వినతిపత్రాలు సమర్పించారు.

ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

పెద్ద కంపెనీలు, పారిశ్రామికవేత్తలకు వందల ఎకరాల భూములు కేటాయిస్తున్న ప్రభుత్వం, అందులో కొంతభాగాన్ని పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని ఆయన సూచించారు.

మండలంలో ఒకే సర్వే నంబరులో సుమారు 8 ఎకరాల భూమి ఉన్నప్పటికీ, దానిని డొంక భూమి, స్మశానం వంటి పేర్లతో చూపిస్తూ సుమారు 25 మంది ఆక్రమించుకున్నారని ఆరోపించారు. సమాచారం హక్కు చట్టం ద్వారా ఈ వివరాలు బయటపడినప్పటికీ, ప్రస్తుతం ఆ భూమి ఇళ్ల మధ్యలో ఉండటం వల్ల పేదలు స్థలాల కోసం కోరుతున్నా అధికారులు వివిధ కారణాలు చూపుతూ




నిరాకరిస్తున్నారని విమర్శించారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు మారినా పేదల సమస్యలు మాత్రం పరిష్కారం కాకుండా అలాగే కొనసాగుతున్నాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దోమా రాజారెడ్డి, సీనియర్ నాయకులు అచ్యుతుని బాబురావు, వీర్లంకమ్మ, నాగమణి, మస్తాన్‌రెడ్డి, నాయుడు సీతారామరెడ్డి, సమ్మెటి శివపార్వతి, మర్రి మస్తానమ్మ, ఆట్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది హరి ప్రసాద్ హత్యను ఖండించిన సత్తెనపల్లి న్యాయవాదులు



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** న్యాయవాది శ్రీరామ్ హరిప్రసాద్ దారుణహత్యను తీవ్రంగా ముక్తకంఠంతో ఖండించిన సత్తెనపల్లి న్యాయవాదులు . పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణంలోని సత్తెనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగూరి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో మరియు బార్ అసోసియేషన్ కార్యవర్గం తీర్మానంలో భాగంగా సత్తెనపల్లి లోని నాలుగు న్యాయస్థానంలో న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించి తాలుక న్యాయస్థాన ప్రాంగణంలో ఉన్న న్యాయదేవత విగ్రహం వద్ద సమావేశం అయ్యి తీవ్ర నినాదాలు చేశారు. వరుస న్యాయవాదుల పై దాడులు మరియు హత్య సంఘటనలు తీవ్రంగా ఖండించారు. ఒంగోలు లో ప్రాక్టీస్ చేస్తున్న యువ న్యాయవాది శ్రీరామ్ హరిప్రసాద్ దారుణ హత్యను తీవ్రంగా ఖండించారు. చిలకలూరిపేట పరిధిలో ఈ హత్య జరిగిన విషయం తేలిసిందే, పోలీస్ డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహించే కానిస్టేబుల్లె దీనిలో ముద్దాయిలు అవ్వటం గమానార్హం. వీరిని కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు చేయాలి అని నినాదాలు చేశారు. క్రమశిక్షణ కు మారుపేరు అని చెప్పుకొనే పోలీస్ వ్యవస్థలో జరుగుతున్న వరుస అకృత్యాలు మరియు ఘోరాలు ను పోలీస్ ఉన్నతాధికారులు అరికట్టాలి వ్యవస్థ ను గాడిలో పెట్టాలి అని న్యాయవాదులు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఫైర్ క్రాకర్స్ లైసెన్సు దారులతో సమీక్షాసమావేశం నిర్వహించిన పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ :సంజనా సింహ.



**క్రైమ్ కౌంటర్ నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె)**–వేసవి కాలదృశ్య సోమవారం పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహ ఫైర్ క్రాకర్ లైసెన్సు దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫైర్ క్రాకర్స్ అమ్మకం దారులు తప్పనిసరిగా లైసెన్సులను తీసుకోవాలనిసూచించారు. లేని వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే రెన్యువల్ అయి పోయిన వారు రెన్యువల్ చేసుకోవాలని అన్నారు. ఈ వేసవి కాలంలో లైసెన్స్ దారులు, కాకర్స్ షాపు నిర్వాహకులు,మరిన్ని తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. కార్యక్రమంలో లైసెన్స్ దారులు,షాపుల నిర్వాహకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని దోచుకున్న నాయకుడు శంకర్రావు నాగోతు నాగార్జున

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** పెదకూరపాడు నియోజకవర్గంలో గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే శంకర్రావు ఆధ్వర్యంలో అవినీతి రాజ్యమేలిందని అభివృద్ధి పేరుతో నియోజకవర్గంలో ఉన్న వనరులు దోచుకున్నారని అత్తలూరు సొసైటీ చైర్పర్సన్ నాగోతు నాగార్జున సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు పై కేసులు పెట్టి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు మా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్న ఆధ్వర్యంలో నియోజకవర్గం లో అభివృద్ధి జరుగుతుంటే వైసిపి నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఎవరు హయాంలో అభివృద్ధి జరుగుతుందో ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తెలియజేశారు. మా ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో శంకర్రావు అతని బృందం తిరగలేరని నాగార్జున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ కౌంటర్ గుంటూరు

# మంచి ఆహారంతో సరైన జీవనశైలి సిడిపివో వెంకటరమణ





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : మంచి ఆహారం తీసుకోవడం వలన సరైన జీవనశైలి అలవర్చుకోవచ్చని కోసూరు అంగన్వాడి సిడిపిఓ వెంకటరమణ సోమవారం అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమం లో భాగంగా పెదకూరపాడు అంగన్వాడి వన్ సెంటర్ లో ఆరోగ్యకరమైన ఆహారం, ఫాస్టుఫుడ్స్ పై అవగాహన, ఇంటి వంట ఆహారం ప్రాముఖ్యత ,ఫుడ్ డెమో తదితర అంశాల గురించి సిడిపిఓ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ షేక్ పెద ఇమాంబి, అంగన్వాడి కార్యకర్తలు తల్లులు ,స్కూల్ టీచర్స్, తల్లి తండ్రులు పాల్గొన్నారు. పోషకాహార ప్రదర్శనలో భాగంగా మునగాకు పకోడీ తయారు చేశారు తల్లులకు కూడా ఈ డెమో విధానం చూయించారు.



సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల మండలం తొండపి గ్రామం నందు రాయిడి వారి రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన. శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అభివృద్ధికి కేరాఫ్ మా ప్రవీణ్ అన్న ఎడ్లూరి దానియేలు



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు అమరావతి న్యూస్ : పెదకూరపాడు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే అది ఎమ్మెల్యే ప్రవీణ్ అన్నతోనే సాధ్యమని పెదకూరపాడు నియోజకవర్గ ఎస్సీ సెల్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎడ్లూరి దానియేలు సోమవారం అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గ వైసీపీ నేత నంబూరి శంకర్రావు ప్రెస్ మీట్లు పెట్టి ఎవరో రాసి ఇచ్చిన స్క్రిప్ట్ చదువుతూ పొంతన లేని మాటలతో అసత్య ఆరోపణలతో తన ఉనికిని చాటుకోవాలనే ప్రయత్నంలో భాగంగానే మా కూటమి ప్రభుత్వం పై మా శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలియజేశారు . మారుమూల ప్రాంతాలకు కూడా నియోజకవర్గంలో రోడ్లు వేస్తున్న ఘనత ప్రవీణ్ అన్నకి దక్కుతుందని దానియేలు అన్నారు . కూటమి ప్రభుత్వంపై, మా నాయకుడు ఎమ్మెల్యే ప్రవీణ్ అన్న చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇష్టానుసారంగా మాట్లాడితే నియోజకవర్గంలో మా కార్యకర్తలు మిమ్మల్ని తిరగనివ్వరని అన్నారు . కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంచినేని రాజా, కన్నదార వసంతరావు, మహిళా నాయకురాలు చింక నాగలక్ష్మి, అత్తలూరు సొసైటీ చైర్ పర్సన్ నాగోతు నాగార్జున, ఒట్టికుంట నరేష్, పెద్ది బోయిన భూసియా యాదవ్ ఇంకా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి.-ఎమ్మెల్యే జి.వి.



క్రైమ్ కౌంటర్ వినుకొండ ప్రతినిధి (జి.యం.కె)- భారత రాజ్యాంగ నిర్మాత,పేద బడుగు బలహీన వర్గాలపెన్నిధి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ. ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధన కొరకై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని కొనియాడారు. అంబేద్కర్ 135 జయంతి వేడుకలను పండుగ వాతావరణం లో జరుపుకోవడం, అంబేద్కర్ ఆలోచన విధానాలపై చర్చించుకోవడం, సామాజిక మార్పు కోసం,కులవివక్ష అంటరానితనం నిర్మూలనకు కృషిచేసి అత్యున్నత కీర్తి ప్రతిష్టలు పొందిన అంబేద్కర్ సేవలను స్మరించుకొనేందుకు వినుకొండ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి తెలుగుదేశం,బి. జె.పి,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు,ముఖ్యంగా పేద,బడుగు,బలహీన వర్గాలకు చెందిన నాయకులు అభిమానులు కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి నరసరావుపేట రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు, స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న విగ్రహం వద్దకు చేరుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరుగుతుందని ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జీవి వెల్లడించారు.

# ఓబీసి మహిళల ఉప-కోట విషయమై అన్ని రాజకీయ పార్టీలు మౌనం వీడాలి - బిసి సంక్షేమ సంఘం

క్రైమ్ కౌంటర్ నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె)- ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం లో సోమవారం జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళ సబ్ కోట కేటాయింపులు జరగాలని బిసి సంక్షేమ సంఘ నాయకులు బాదుగున్నల శ్రీను ఆధ్వర్యంలో పల్నాడు కలెక్టర్ కృతిక శుక్లాకు వినతి పత్రం అందచేశారు.

ఈ సందర్భంగా, పల్నాడు జిల్లా బీసీ మహిళ నాయకులు మాజీ కౌన్సిలర్ కదం జ్యోతి మాట్లాడుతూ 2023 లో చేసిన మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి, కేంద్రం 2029 నుండే అమలు జరపాలనుకోవడాన్ని స్వాగతిస్తున్నామని,కానీ గత మూడు దశాబ్దాలుగా ఓబీసీ మహిళాసంఘాలు పోరాడుతున్న ఓబీసీ మహిళల ఉప-కోటా గురించి అన్ని రాజకీయ పార్టీలు మౌనం వహించాయని అన్నారు.ఇంకా వారు ఓబీసీ మహిళలకు సబ్-కోటా తేల్చకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయడాన్ని అన్ని జాతీయ ఓబీసీ సంఘాలతో పాటు-మొత్తం ఓబీసీ సమాజం తీవ్రంగావ్యతిరేకిస్తుందన్నారు.

"తాను ఓబీసీనే"అన్న ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం-పక్షాలకు గాని,అణగారిన వర్గాలకు ముఖ్యంగా ఓబీసీల అభ్యున్నతే మా లక్ష్యమనే కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పార్టీలు గానీ మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళల సబ్ కోటా గురించి ఎందుకు మాట్లాడడం లేదో-ఓబీసీల పట్ల వారికున్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలపాన్నారు.దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న ఓబీసీల ప్రధాన డిమాండ్లపై మౌనం వహించడం గాని- తాత్సారం చేయడం గాని పాలక- ప్రతిపక్షాలకు తగదన్నారు. భారతీయ ఆధిపత్య పెత్తందారీ మనువాద సమాజంలో అనాదిగా అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న ఓబీసీ మహిళలు,అన్ని హంగులున్న అగ్రవర్ణ మహిళలతో ఎన్నికలలో పోటీపడి పార్లమెంటులో అడుగుపెట్టడం అసాధ్యమని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు తెలియదా అన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను మాట్లాడుతూ ఓబీసీల ఓట్లతో గద్దెనెక్కె నేటి అన్ని పాలక-ప్రతిపక్ష పార్టీలు ఓబిసి మహిళలకు సామాజిక న్యాయం అందించాల్సిన బాధ్యతను విస్మరించడం అన్యాయమన్నారు.గత ప్రభుత్వాలన్నీ పెడచెవిన పెట్టినా ఈనాటి ఒక ఓబీసీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



నేతృత్వంలోని కేంద్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కూడా"నిమ్మకు నీరెట్టినట్లు"ఉండటం విచారకరమన్నారు . రాష్ట్రంలో తమది బీసీల పార్టీ అంటే కాదు తమదే అసలైన బీసీల పార్టీ అంటూ పోటీ పడే తెలుగుదేశం, వైసీపీ, జనసేన పార్టీలు మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు ఉప-కోటా ఇప్పించి సామాజిక న్యాయం అందించాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు.అందుకే రాష్ట్రంలోని డబల్ ఇంజన్ ప్రభుత్వ పక్షాలతో పాటు వైసీపీ కూడా ఈ అంశంపై మౌనం వీడి అన్ని పక్షాలు కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు.ఓబీసీ సంఘాల ఆశలు-ఆకాంక్షల మేరకు జనగణనతో పాటు సమగ్ర కుల గణన-నియోజకవర్గాల పునర్విభజనలతో పాటు ఓబిసి మహిళలకు సబ్ కోటా చట్ట సవరణలను ఈ పార్లమెంటు సమావేశాలలోనే చేసి,2029 నుండే నూతన మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని, ఈనెల 16, 17, 18, తేదీలలో ప్రత్యేక పార్లమెంటు సమావేశాల సందర్భంగా బీసీ మహిళా ఉపకోట ప్రకటించాలని లేని పక్షంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ద్వారా తెలియజేస్తామని బాదుగున్నల శ్రీను అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా మహిళా నాయకురాలు మాజీ కౌన్సిలర్ కదంజ్యోతి మరియు మండల బీసీ నాయకులు వివరపట్నపు శ్రీరాములు,యువజన అధ్యక్షులు సుతారం విశ్వేశ్వరరావు, గార్లపాటి ప్రసన్నకుమార్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# తమిళ జాలర్ల నియంత్రణకు నాలుగు గస్తీ బోట్లు

ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్): మత్స్యకారుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ వెంకటేశ్వర్ చెప్పారు.కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర అధికారులు మత్స్యకారులతో సోమవారం మధ్యాహ్నం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పక్క రాష్ట్రాల మత్స్యకారులతో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.గస్తీ కోసం నాలుగుబోట్లను మంజూరు చేయగా రెండు బోట్లు నెల్లూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాల్లో గస్తీ వుండేలా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఇతరరాష్ట్రాల నుంచి మన జలాల్లోకి వచ్చే జాలర్లను నియంత్రించడానికి 24 గంటలూ గస్తీ చేపట్టామన్నారు. మెరైన్ పోలీసులకు రూ.25లక్షలు కూడా మంజూరు చేశామన్నారు. కొత్త బోట్లు త్వరలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. జువ్వలదిన్నె ప్రాంతంలో చిన్న జెట్టి ఏర్పాటు చేస్తామన్నారు.ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ మత్స్యకారుల భద్రత కోసం గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 800హెచ్పీ సామర్థ్యం కలిగిన స్టీల్ బోట్లను గస్తీ విభాగంలోకి తీసుకువస్తామన్నారు. మెరైన్ పోలీసు విభాగాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు.జిల్లా అటవీశాఖ అధికారి సాయిబాబా, జిల్లా మత్స్యశాఖ అధికారి రాజేష్, సూళ్ళూరుపేట ఆర్డీవో దేవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అడ్మిషన్ల పేరుతో ప్రైవేట్ టీచర్లపై వేధింపులు ఆపాలి- డివైఎఫ్ఐ.

క్రైమ్ కౌంటర్ నరసరావుపేట ప్రతినిధి (జి.యం.కె)-ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల పేరుతో టీచర్లపై తీవ్ర ఒత్తిడి పెడుతున్నాయని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.ఆంజనేయరాజు విమర్శించారు. ప్రైవేట్ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పరిస్థితిని విద్యా ఉన్నతాధికారులు స్పందించాలని అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం జూన్లో మాత్రమే అడ్మిషన్లు ప్రారంభించాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా కొన్ని పాఠశాలలు డిసెంబర్ నుంచే ముందస్తు అడ్మిషన్లు చేపట్టి నిబంధనలు ఉల్లంఘిస్తున్నాయని అన్నారు. ప్రతి రోజు స్కూల్ ముగిసిన తర్వాత టీచర్లను ఇంటింటికీ పంపిస్తూ అడ్మిషన్ల కోసం ప్రచారం చేయిస్తున్నారని వారికి నిర్దిష్ట టార్గెట్లు విధించి వారిపై ఒత్తిడి తెస్తున్నారని టార్గెట్లు పూర్తి చేయకపోతే జీతాలు నిలిపివేయడం, ఉద్యోగం తీసేస్తామని బెదిరించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సెలవు రోజుల్లో కూడా టీచర్లతో పనిచేయిస్తున్నారని అలాగే తల్లిదండ్రులపై కూడా ఒత్తిడి తెచ్చి పుస్తకాల కోసం ముందస్తు చెల్లింపులు చేయిస్తున్నారని అన్నారు.ఇది తల్లిదండ్రులకు ఆర్థిక భారం పెడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా విద్యా శాఖ అధికారులు దృష్టి సారించి ముందస్తు అడ్మిషన్లు నిలుపుదలకు చర్యలు చేపట్టాలని,టీచర్లపై వేధింపులు ఆపేలా చర్యలు తీసుకోవాలని,సెలవు రోజుల్లో కూడా పూర్తి జీతభత్యాలు చెల్లించేలా పాఠశాలల యాజమాన్యంకు సూచించాలని నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలల గుర్తింపు రద్దు చేసి టీచర్ల,విద్యార్థుల తల్లిదండ్రులకు భారం తగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# కొత్త తరగతుల్లోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు సహాయం

**వేటపాలెం, ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్):** వేటపాలెంలోని జీవికేసి స్వామి దయానంద సేవాశ్రమంలో చదువుతున్న విద్యార్థులకు పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. రాబోయే నూతన విద్యా సంవత్సరానికి ముందుగా పుస్తకాల కొనుగోలుకు ప్రతి విద్యార్థికి రూ.300 చొప్పున నగదు పంపిణీ చేశారు. అమెరికాలో ఉన్నత ఉద్యోగం చేస్తున్న ఎర్రబోతు సందీప్ కుమార్ సూచన మేరకు, ఆయన తల్లిదండ్రులు సీతారామయ్య, రమాదేవి ఈ నగదు సహాయాన్ని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు పాల్గొని, పరీక్షలు ముగించుకుని కొత్త తరగతుల్లోకి ప్రవేశిస్తున్న విద్యార్థులకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సందీప్ కుమార్ కుటుంబం చేస్తున్న ఈ సేవా కార్యక్రమం అభినందనీయం అని పేర్కొన్నారు. అలాగే స్వామి దయానంద ఆశీస్సులు వారికి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

# వేగం కన్నా-ప్రాణం మిన్న.

## హెల్మెట్ ధరించండి ప్రాణ రక్షణ పొందండి.-ఎస్సై సతీష్.



**క్రైమ్ కౌంటర్ నకరికల్లు ప్రతినిధి(జి.యం.కె)**–మండలంలోని అడ్డరోడ్డు గ్రామంలో సోమవారం వాహన ప్రమాదాల రక్షణ కొరకై తీసుకోవలసిన జాగ్రత్తలపై నకరికల్లు ఎస్సై కె.సతీష్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేగం కన్నా-ప్రాణం మిన్న అని హెల్మెట్ లేకుండా ప్రయాణించడం అత్యంత ప్రమాదకరమని తెలిపారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్ ధరించకుండా ప్రయాణించి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని కావున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులచే హెల్మెట్ కొనిపించి హెల్మెట్ వలన కలిగే రక్షణ గురించి అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు అపరాధ రుసుం విధించి వారికి తగు సూచనలు చేశారు.

# పాలేరు వాగులో తగ్గిన ప్రవాహం

**ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సంజామల, : మండలంలో పది గ్రామాలకు సాగు, తాగునీరు అందంచే పాలేరు వాగులో నీటి ప్రవాహం తగ్గింది. దీంతో రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఏప్రిల్ లోనే ప్రవాహం తగ్గడం ఇదే మొదటిసారని వాపోతున్నారు. ఎగువన ఉన్న అవుకు రిజర్వాయర్ నుంచి వృథా జలాలు గొల్లలేరు డ్రైన్ ద్వారా వాగులో చేరుతాయి. రిజర్వాయర్‌లో నీటి మట్టం తగ్గడంతో వాగుకు నీరు రావడం లేదు. మండలంలోని వసంతపురం, కమలపురి, ఓ(త్రమాన్‌దిన్నె, బొందలదిన్నె, ముదిగేడు, ముక్కమల్ల, ముచ్చలపురి, ఎగ్గోని, కొత్తపేట, సంజామల మీదుగా వాగు ప్రవహిస్తుంది. ఈ గ్రామాలల్లో పది మంచినీటి పథకాలు కొనసాగుతున్నాయి. 4వేల ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మినుము, మిరప, తదితర పంటలను సాగు చేస్తారు. ప్రస్తుతం వరి పంట, మొక్కజొన్న పంటలు 70శాతం కోతకు వచ్చాయి. మిగిలిన 30శాతం పంటలకు మరో మూడుతడ్లు నీరు అవసం. అయితే ప్రవాహం తగ్గడంతో ఏంచేయాలో తెలియడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. జలవనరుల అధికారులు స్పందించి పది గ్రామాలకు సాగు, తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని పరివాహక రైతులు, ప్రజలు కోరుతున్నారు.



# సముద్రంలో చేపల వేట నిషేధం



**ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సముద్రంలో చేపల వేటపై మంగళవారం అర్ధరాత్రి నుంచి నిషేధం అమలులోకి రానుంది. మత్స్య సంపద పునరుత్పత్తి కోసం ఏటా రెండు నెలలపాటు సముద్రంలో చేపల వేటను ప్రభుత్వం నిషేధిస్తున్నది. అదే మాదిరిగా ఈ ఏడాది ఏప్రిల్ 15వ తేదీ నుంచి జూన్ 14వ తేదీ వరకు నిషేధం విధించింది.

మత్స్య సంపద పునరుత్పత్తి కోసం ప్రభుత్వం ప్రతి ఏడాది సముద్రంలో రెండు నెలల పాటు చేపలవేట నిషేధాన్ని అమలు చేస్తున్నది. ఈ ఏడాది కూడా ఏప్రిల్ 14వ తేదీ అర్ధరాత్రి నుంచి జూన్ 14వ తేదీ అర్ధరాత్రి వరకు 61 రోజులపాటు సముద్రంలో చేపల వేటను నిషేధిస్తూ ప్రభుత్వం జిల్లా మత్స్య శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జిల్లాలో అచ్యుతాపురం, పరవాడ, రాంబిల్లి, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో 28 మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. ప్రభుత్వ రికార్డుల ప్రకారం 12,402 మత్స్యకార కుటుంబాలు వున్నాయి. వీరు 1,922 మెకనైజ్డ్ బోట్లు, 290 నాన్ మెకనైజ్డ్ బోట్ల ద్వారా సముద్రంలో చేపల వేట సాగిస్తుంటారు. అయితే మత్స్య సంపద పునరుత్పత్తి కోసం మంగళవారం అర్ధరాత్రి నుంచి సముద్రంలో చేపల వేటను నిషేధిస్తున్నట్టు ఆయా మత్స్యకార గ్రామాల్లో సచివాలయాల సిబ్బంది ద్వారా ప్రచారం చేయించారు. జూన్ 14వ తేదీ అర్ధరాత్రి వరకు మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు. అయితే కొద్ది రోజుల నుంచి సముద్రంలో మత్స్య సంపద లభ్యత తగ్గిపోవడంతో చాలా మంది మత్స్యకారులు వేటను నిలుపుదల చేశారు. ఇంజన్ బోట్లను, వలలను తీరానికి చేర్చి భద్రపరుస్తున్నారు. కాగా చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారుల జీవనోపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నది. గత ఏడాది సముద్రంలో వేట విరామం సమయంలో జిల్లాలో 12,402 మంది మత్స్యకారులకు ప్రభుత్వం సాయం అందించింది. ఈ ఏడాది కూడా సాయం అందించడానికి మత్స్య శాఖ అధికారులు ఆయా మత్స్యకారుల బ్యాంకు ఖాతాలు, ఇతర వివరాలు సేకరిస్తున్నారు.

# శ్రీకాకుళం- తిరుపతి హంసఫర్ రైలుకు ఎలమంచిలిలో హాల్ట్



**ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** శ్రీకాకుళం– తిరుపతి మధ్య కొత్తగా ప్రవేశపెట్టిన 'హంసఫర్' వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఎలమంచిలి స్టేషన్‌లో కూటమి నేతలు, కార్యకర్తలు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. శ్రీకాకుళంలో సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు జెండా ఊపి ప్రారంభించిన ఈ రైలు... సాయంత్రం ఆరు గంటలకు ఎలమంచిలి స్టేషన్‌కు చేరింది. ఇక్కడ హాల్ట్ కల్పించినట్టు తెలియడంతో స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో స్టేషన్‌కు తరలివచ్చారు. ఎలమంచిలి స్టేషన్‌కు చేరుకున్న హంసఫర్ రైలుకు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, జనసేన పార్టీ ఉత్తరాంధ్ర ప్రతినిధి సుందరపు సతీశ్‌కుమార్, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు పిల్లా రమాకుమారి, తదితరులు స్వాగతం పలికారు. అనంతరం రైలులో ప్రయాణిస్తున్న వారికి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ, శ్రీకాకుళం– తిరుపతి హంసఫర్ వీక్లీ రైలుకు ఎలమంచిలిలో హాల్ట్ కల్పించడం వల్ల నియోజకవర్గం నుంచి తిరుపతి వెళ్లే వారికి ఎంతో ఉపయోగకరంగా వుంటుందని అన్నారు. సుమారు ఐదు నిమిషాల అనంతరం రైలు ఇక్కడి నుంచి బయలుదేరింది.

మండలంలోని దిమిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అగ్నిప్రమాదం సంభవించింది. సోమవారం సాయంత్రం 4.15 గంటల ప్రాంతంలో ఆపరేషన్ థియేటర్‌లో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయి. దీంతో ఖరీదైన వైద్య పరికరాలు, ఏసీలు, బెడ్లు, విద్యుత్ వైరింగ్ పూర్తిగా కాలిపోయాయి. పీహెచ్‌సీ సిబ్బంది ఎలమంచిలి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. ఈలోగా స్థానికులతో కలిసి తమ వంతు ప్రయత్నం చేసి మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాదం కారణంగా సుమారు రూ.5 లక్షల ఆస్తి నష్టం వాటిల్లి వుంటుందని ఆస్పత్రి వైద్యాధికారి వెంకటేశ్ చెప్పారు. పీహెచ్‌సీలో జరిగిన అగ్నిప్రమాదం గురించి డీఎంహెచ్‌వోకు, ఇతర అధికారులకు తెలియపరిచినట్టు ఆయన చెప్పారు.



# పెరిగిన విద్యుత్ వాడకం

**ఎండలు మండిపోతుండడమే కారణం**

**విశాఖ సర్కిల్‌లో రోజుకు సగటు వినియోగం 18 మిలియన్ యూనిట్లు**

**ఈ నెల 11న 20 మిలియన్ యూనిట్లు క్రాస్**

**మిగిలిన రోజుల్లోనూ 19 మిలియన్ యూనిట్లుపైనే**

**వచ్చే నెలలో మరింత పెరిగే అవకాశం**

**ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎండలు ఠారెత్తిస్తున్నాయి. బయట తిరగలేని విధంగా వాతావరణం మారిపోయింది. ఇంట్లో ఉన్నా, ఆఫీసులో ఉన్నా ఒకటే ఉక్కపోత. అందుబాటులో ఉంటే ఏసీ లేదంటే కూలర్. ఇవేమీ లేకపోతే ఫ్యాన్ అయినా తప్పనిసరిగా వాడాల్సి వస్తోంది. దీంతో విద్యుత్ వినియోగం క్రమంగా అధికమవుతోంది. విద్యుత్ లోడ్ డిమాండ్ కూడా పెరుగుతోంది.

విశాఖపట్నం సర్కిల్‌లో పది లక్షల మంది విద్యుత్ వినియోగదారులు ఉన్నారు. వీరంతా కలిసి రోజుకు సగటున 18 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగిస్తారు. అదే మే నెల ఎండలైతే ఈ డిమాండ్ 20 మిలియన్ యూనిట్ల నుంచి 22 మిలియన్ యూనిట్ల వరకు పెరుగుతుంది. ఇది ఏప్రిల్ నెలే. అయినా ఎండలు మండిపోతున్నాయి. దాంతో విద్యుత్ వినియోగమూ ఆ స్థాయిలో కనిపిస్తోంది. ఈ నెల 11వ తేదీన అంటే శనివారం 20 మిలియన్ యూనిట్లు దాటేసింది. ఈ నెలలో ఇప్పటివరరకూ అదే అత్యధిక వినియోగం కావడం గమనార్హం. అదేవిధంగా ఈ 9, 10 తేదీల్లో కూడా ఇంచుమించుగా విద్యుత్ వినియోగం అలాగే నమోదైంది. 9న 19.384 మి.యూ., 10న 19.991 మి.యూ. వాడేశారు. మళ్లీ 12వ తేదీన అంటే ఆదివారం కూడా 19.11 మి.యూ. కాల్చేశారు. ఈ క్రమంలో విద్యుత్ డిమాండ్ 847 మెగావాట్ల నుంచి ఏకంగా 990 మెగావాట్లకు చేరింది. ఇంకో రెండు రోజులు ఆగితే వేయి మెగావాట్లకు చేరుతుంది.

జోన్–2లోనే అధిక వినియోగం

ఈపీడీసీఎల్ అధికారులు పరిపాలనా సౌలభ్యం కోసం విశాఖపట్నం (జిల్లా) సర్కిల్‌ను మూడు జోన్లుగా విభజించారు. జోన్–1లో మహారాణిపేట, జగదాంబ, ఆశీల్‌మెట్ట, సీతమ్మధార, మద్దిలపాలెం తదితర ఏరియాలు, జోన్–2లో కంచరపాలెం, మర్రిపాలెం, ఎన్‌ఎస్‌టీఎల్, ఆటోనగర్, కూర్మన్నపాలెం, వడ్లపూడి, పెదగంట్యాడ, జోన్–3లో మధురవాడ, కొమ్మాది, పీఎంపాలెం, సాగర్‌నగర్, ఆరిలోవ, పెందుర్తి, వేపగుంట, ఆనందపురం, భీమిలి ప్రాంతాలు ఉన్నాయి. ఇప్పుడు జోన్–2లోనే రోజుకు 11 మిలియన్ యూనిట్లకు పైగా విద్యుత్‌ను వినియోగిస్తున్నారు. జోన్–1లో సగటున రోజుకు 3 మి.యూనిట్లు, జోన్–3లో రోజుకు సగటున 5 మిలియన్ యూనిట్లు వాడుతున్నారు.

ఇంకా వినియోగం పెరుగుతుంది

శ్యాంబాబు, ఎస్‌ఈ, విశాఖ సర్కిల్.

విద్యుత్ వినియోగం ప్రస్తుతం కొంచెం మాత్రమే పెరిగింది. మే నెల వస్తే డిమాండ్ ఇంకా పెరుగుతుంది. రోజుకు 22 మిలియన్ యూనిట్లు దాటుతుంది. అందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నాం.

# అనాథల్లా చిన్నారులు

## మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు నిరాకరించిన బంధువులు

## మార్చురీలో తల్లి మృతదేహం!

**ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేవనకొండ, వివాహేతర సంబంధం పిల్లల పాలిట శాపమైంది. అభం, శుభం తెలియని ఇద్దరు బాలలు అనాథలయ్యారు. శనివారం కడప జిల్లా ప్రొద్దుటూరు పరిధిలోని లింగాపురం గ్రామంలో ఒకే చీరకు ఉరివేసుకుని ప్రియుడు రంగస్వామి, ప్రియురాలు ప్రమీల మృతి చెందిన విషయం తెలిసిందే. మృతురాలు ప్రమీలకు అంతకముందే వివాహం కావడంతో ఇద్దరు పిల్లలు మృత్యుంజయ(12), ప్రకాష్(7) ఉన్నారు. ప్రమీల మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు నిరాకరించారు. తమ పరువు మర్యాదలు తీసిందంటూ బంధువుల్లో ఏ ఒక్కరూ మృతదేహాన్ని తీసుకెళ్లేందుకు రాలేదు. దీంతో మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రి మార్చురీలోనే ఉంచారు. అయితే ఆమె పిల్లలు మృత్యుంజయ, ప్రక్ష?షలను కూడా బంధువులు తీసుకెళ్లకపోవడంతో చిన్నారులను పోలీసులు తమ వద్దే ఉంచుకున్నారు. పోలీసులు మానవతాదృక్పథంతో చిన్నారులను స్థానికుల వద్ద తాత్కాలికంగా రక్షణ కల్పించారు. కడప ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, ఏఎస్పీ విభూకృష్ణ ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి పిల్లలను కడపలోని అమ్మఒడి పిల్లల ఆనాథశరణాలయానికి తరలించిన్నట్లు ప్రొద్దుటూరు సీఐ నాగభూషణ్, ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. పిల్లలకు అవసరమైన దుస్తులు, వస్తువులు పోలీసులు అందజేసి మానవత్వం చూపారు.



క్రైం కౌంటర్ ప్రకాశం

మంగళవారం 14 ఏప్రిల్ 2026

# జాతీయ పురస్కారం అందుకున్న నేషనల్ డైరెక్టర్

## గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరించాలి!



**గుడ్లూరు క్రైం కౌంటర్ ప్రతినిధి, ఎంపీడీవో** కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. మొత్తం 31 శాఖల అధికారులకు గాను.. 8 మంది మాత్రమే హాజరు కావడంపై ఆయనఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుంచి గ్రీవెన్స్ కు హాజరు కావాలన్నారు.శాఖల వారీగా, గత 3 నెలలుగా పెండింగ్ లో ఉన్న అర్జీలను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యాలయానికి వచ్చిన అర్జీదారులను ప్రత్యేకంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయన మాట్లాడుతూవైసీపీ ప్రభుత్వంలో రీసర్వే కారణంగా రెవెన్యూ సమస్యలు ఎక్కువగా వచ్చాయన్నారు. ప్రభుత్వం వాటి పరిష్కారంపై దృష్టి పెట్టిందన్నారు. అధికారులు బాధ్యతగా పనిచేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. గ్రీవెన్స్ లో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు చర్యలను తీసుకుంటున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో వెంకటేశ్వరరావు, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న జర్నలిస్ట్ రమణయ్య



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** తెలుగు వార్త జాతీయ దినపత్రిక కందుకూరు ఆర్ సి ఇంచార్జ్ గా పనిచేస్తున్న కామేపల్లి రమణయ్య ఉత్తమ జర్నలిస్టు అవార్డును సోమవారం అందుకున్నారు 2025-26 ఏడాదిలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన జర్నలిస్టులకు వార్త జిల్లా యాజమాన్యం అవార్డులనుప్రకటించింది.ఇందునిమిత్తం సోమవారం చీరాల రామాపురం బీచ్ లో 7స్టార్ రిసార్ట్స్ లో ఉమ్మడి ప్రకాశ శీ జిల్లా వార్త రిపోర్టర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జర్నలిస్టు రమణయ్య ఉత్తమసేవలను అందించినందుకుగాను ప్రకాశం వార్త జిల్లా వార్త దినపత్రిక మేనేజర్ ఎం అల్లురెడ్డి ,జిల్లా ఎడిషన్ ఇన్ ఛార్జ్ సునీల్ రమణయ్యను శాలువా కప్పి మెమెంటో అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పలువురు వార్తా విలేకరులు పాల్గొన్నారు.




**క్రైమ్ కౌంటర్ న్యూస్.....మార్కాపురం జిల్లా....** పొలాలలోని వ్యర్ధాలు తగలబెట్టేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి: సీఐ సురేష్ పొలాలలో వ్యర్ధాలు తగలబెట్టేటప్పుడు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ రైతులకు సూచించారు. ఇటీవల కొంత మంది రైతులు తమ పొలంలోని వ్యర్ధాలను కాల్చి వేసే సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆ నిప్పు పక్క పొలాల పంటకు అంటుకొని తోటి రైతులు ఆర్థికంగా భారీగా నష్టపోతున్నారని సిఐ అన్నారు. కాబట్టి రైతులు ఎవరన్నా తమ పొలంలోని వ్యర్ధాలు కాల్చివేసే సమయంలో జాగ్రత్తలు తీసుకుంటూ వ్యర్ధాలు పూర్తిగా కాలిపోయే వరకు అక్కడే ఉండి నిప్పును ఆర్పి వేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి తోటి రైతుకు ఆర్థికంగా పంట నష్టం చేకూరుస్తే చర్యలు తప్పమన్నారు.....

## ఇండస్ట్రీ వర్కర్స్ బోర్డు షేక్ సిద్ధాం



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**సాహిత్య, సామాజిక, ఆధ్యాత్మిక సేవారంగాలలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకొన్న షైక్ సిద్ధాంబికుగోల్డెన్ అచీవ్మెంట్స్ 2026 అవార్డు అందుకున్నారు. కరవాది లో వివేకానంద విద్యాసంస్థల స్కూలు ప్రాంగణంలో. నాటకరంగ దినోత్సవం సందర్భంగాజరిగిన జాతీయ సేవా పురస్కారాల వేడుకలలో ఎల్సీఈఎస్ కళానిలయం ఆధ్యాత్మిక సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా. షైక్ సిద్ధాంభికుపురస్కారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ వైద్యులు మల్లికార్జునరావు జాతీయ సెక్రెటరీబుచ్చేశ్వర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివేకానంద విద్యా విహార్ డైరెక్టర్ రఘు ప్రదీప్ రమాదేవి చేతుల మీదుగా షైక్ సిద్ధాంబికుగోల్డెన్ అచీవ్మెంట్స్ 2026 పురస్కారం అందజేశారు. ఆధ్యాత్మిక సేవా రంగలలో. వారు చేస్తున్న సేవలను గుర్తించి పురస్కారం అందజేయడం జరిగింది. గత 25 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించిన షైక్ సిద్ధాంభి ఎందరికో ఆదర్శమని పలువురు కొనియాడారు . సామాజిక ఆధ్యాత్మిక సేవ అనేది అందరూ చేసేది కాదని దానికి నిబద్ధత పట్టుదల చాలా అవసరమని ఆ రెండు కె. బుచ్చేశ్వర్ రావు లో ఉన్నాయని వ్యక్తులు అన్నారు.బంగారం లాంటి షైక్ సిద్ధాంబి కి గోల్డెన్ అచీవ్మెంట్ అవార్డు ఇవ్వడం మా సంస్థకు గర్వకారణం అని సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ కొలకలూరి రవిబాబుకె. బుచ్చేశ్వర్ రావు అన్నారు అన్నారు. షైక్ సిద్దాంభి చేస్తున్న సేవలకు గుర్తుగా ఉభయ రాష్ట్రాల్లో పురస్కారాలు అందచేయడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ రాబోయే తరం షైక్ సిద్దాంభి ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.. ప్రతి ఒక్కరిలో సమాజ సేవ చేయాలనే సంకల్పం ఉంటే సరిపోదని అందుకు తగిన దీక్ష ఆలోచన చాలా అవసరమని అన్నార. షైక్. సిద్ధాంభి కి షీల్డ్ అందజేసే ఘనంగావారికీ జ్ఞాపకను అందజేశారు. మెమెంటో మరియు సర్టిఫికేట్ అందజేసి తలపాగా చుట్టి ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. ఈపురస్కారం రావడం పట్ల షైక్ సిద్ధంభి స్పందిస్తూ చేసిన సేవలకు గుర్తుగా ఈపురస్కారం రావడం చాలాసంతోషంగా ఉందని ప్రతి ఒక్కరు తమ తమ రంగాల్లో కష్టపడి ఒక ఉన్నత స్థాయికి రావాలని అన్నారు. ఈసందర్భంగా నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. షైక్ సిద్ధాంభి కి పురస్కారం రావటం పట్ల ప్రజాసంఘాల ప్రతినిధులు, పలు సాహిత్యాయమాలు, పలువురు కళాభిమానులు, మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు, వివిధ సంస్థల సంస్థలు ప్రతినిధులు, షేక్ సిద్ధాంభి కి అభినందనలు తెలిపారు. గతంలో వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగింది. ఇటీవల కాలంలోవారు చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను ఎందన్నో ఆకట్టుకున్నాయి కె. షైక్ సిద్ధాంభి ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు సేవ చేయాలని పలువురు కోరారు. షైక్ సిద్దాంబీకు పురస్కారం రావడం పట్ల కుటుంబ సభ్యులు అభినందనలను తెలిపారు.

## ఐరన్ వోర్ ఇనుప ఖనిజాల నిక్షేపాలను జిందాల్ కార్పోరేట్ సంస్థకు అప్పగించడం తగదు!




**ఉలవపాడు క్రైం కౌంటర్ ప్రతినిధి,**సిపిఎం ఉలవపాడు, వలేటివారిపాలెం ప్రాంతీయ కమిటీ సమావేశం కామ్రేడ్. దువ్వూరి. జాన్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ యం. రమేష్ మాట్లాడుతూ వలేటివారిపాలెం మండలం లోని అయ్యవారిపల్లి వద్ద కొండలలో ఉన్న సహజ సంపద అయిన ఐరన్ వోర్ నిక్షేపాలను జిందాల్ అనే కార్పొరేట్ కంపేని కి ఇవ్వటం తగదని పేర్కొన్నారు. ప్రభుత్వమే వీటిని నిర్వహించాలని, సహజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని యం. రమేష్ కోరారు. వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి, చుండి, మాలకొండ, లింగసముద్రంలోని ఎర్రారెడ్డిపాలెం కొండలలో ఉన్న మ్యాగ్నటైట్ ఇనుప ముడిఖనిజాన్ని,గనులను విశాఖ స్టీల్ ప్లాంట్ కి కేటాయించాలని, ప్రభుత్వమే నోటిఫికేషన్ వేయాలని కోరారు. వలేటివారిపాలెం లింగసముద్రం ప్రాంతాలను యువతకి తద్వారా ఉపాధి అవకాశాలు కలుగుతాయని, కార్పొరేట్ సంస్థ అయినా జిందాల్ అప్ప చెప్పడం వలన నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలందరి సమీకరించి రాబోయే కాలంలో ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ సమావేశంలో వలేటివారిపాలెం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్, కమిటీ సభ్యులు ఎస్.డి. గౌస్ భాషా, కత్తి. సుజాత, ఏలూరి. నాగార్జున, సాదు. చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

## 514 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు

**ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఒంగోలు కలెక్టరేట్,జిల్లాలోని ఐదు మండలాల పరిధిలో ఏడు క్లస్టర్లలో కొనుగోలు కేంద్రాల ద్వారా 514 మెట్రిక్ టన్నుల ధాన్యంను సేకరించినట్లు జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం సాయంత్రం రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల సంస్థ, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రబీ సీజన్‌లో 81,421 ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేయగా 2,01,251 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందన్నారు. జిల్లాలోని 41 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యంను రైస్ మిల్లులకు రవాణా చేస్తామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారులు పలు అంశాలను జేసీ దృష్టికి తెచ్చారు. జిల్లాలో రైతులు అధిక మొత్తంలో సన్నరకాల వంగడాలు సాగు చేశారని, అందులో ఎక్కువభాగం బహిరంగ మార్కెట్లో చెప్పారు. దీనిపై జేసీ మాట్లాడుతూ మండల, గ్రామ వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది, రైతులతో సమావేశం ఏర్పాటు కొనుగోలు ప్రక్రియ, మద్దతు ధర, నాణ్యత ప్రమాణాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అధికారులు వరలక్ష్మి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.






## నేడు మంత్రి లోకేశ్ రాక

**ఏప్రిల్ 13 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుపతి(కలెక్టరేట్)/తిరుపతి అర్బన్, ఏప్రిల్ 13 మంత్రి నారా లోకేశ్ నేటిసాయంత్రం తిరుపతికి వస్తున్నారు. బుధవారం తిరుపతి గొల్లవానిగుంటలోని ఎన్టీఆర్ క్రికెట్ పెవిలియన్ స్పోర్ట్స్ కాంప్లెక్సును ఉదయం 9.15గంటలకు ప్రారంభిస్తారు. అనంతరం 10.40గంటలకు చంద్రగిరిలోని నూతన ఎంపీడీవో కార్యాలయంతో పాటు నారా రామ్మూర్తినాయుడు ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్సును ప్రారంభిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు తిరుచానూరు సమీపంలోని రామానాయుడు కల్యాణమండపంలో టీడీపీ నేతలతో సమావేశమవుతారు. సాయంత్రం 5గంటలకు నెల్లూరు జిల్లాకు బయల్దేరి వెళతారు.లోకేశ్ పర్యటన ఏర్పాట్లను సోమవారం కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ఎమ్మెల్యే పులివర్తి నాని, శాప్ చైర్మన్ రవినాయుడు, తుడా చైర్మన్ దివాకర రెడ్డి తదితరులు పరిశీలించారు. గొల్లవానిగుంటలో ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో ఏర్పాట్లు, భద్రత, సదుపాయాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బుధవారం ఉదయం మంత్రి నారా లోకేశ్ క్రికెట్ స్టేడియం ప్రారంభించాక క్రీడాకారులకు అందుబాటులోకి తెస్తామన్నారు.

# ఒక సమస్యపై రెండోసారి ఫిర్యాదు వస్తే ఉపేక్షించను

**అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ హెచ్చరిక**
**ఇకపై ప్రతివారం సమీక్ష**
**అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని ఆదేశం**



**ఏప్రిల్ 13 క్రైమ్ కౌంటర్ న్యూస్):** జీవీఎంసీ పరిధిలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ఒకసారి వచ్చిన ఫిర్యాదు మరోసారి వస్తే ఉపేక్షించేది లేదని అధికారులను కమిషనర్ కేతన్‌గార్గ్ హెచ్చరించారు. ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలపై ఇకపై ప్రతివారం సమీక్షిస్తానని స్పష్టంచేశారు. ప్రధాన కార్యాలయంలో సోమవారం విభాగాధిపతులు, అదనపు కమిషనర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. పీజీఆర్ఎస్‌లో ఒకసారి వచ్చిన ఫిర్యాదులు మళ్లీ వస్తుండడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. పీజీఆర్ఎస్‌తోపాటు సర్వీస్ మేనేజ్‌మెంట్, పురసేవ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత జోన్ కమిషనర్‌తోపాటు విభాగాధిపతులకు వ్యక్తిగతంగా తెలియజేసే బాధ్యతను ప్రత్యేకంగా ఎనిమిది మంది సిబ్బందికి అప్పగించారు. వారంతా పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు సంబంధిత జెడ్సీ, విభాగాధిపతితో ఫోన్ ద్వారా మాట్లాడాలని ఆదేశించారు. అలాగే ఒకే సమస్యపై రెండోసారి ఏదైనా ఫిర్యాదు వస్తే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అంతకంటే ముందు ఫిర్యాదుదారుడితో జోనల్ కమిషనర్, హెచ్ఓడీ స్థాయి అధికారి స్వయంగా మాట్లాడి రెండోసారి ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందనేది తెలుసుకుని నివేదిక రూపంలో తనకు సమాచారం ఇవ్వాలని స్పష్టంచేశారు. పరిష్కరించేసినట్టు మొక్కుబడిగా ఫిర్యాదుదారుడికి సమాధానం ఇచ్చేస్తే సరిపోదని, సంతృప్తిచెందేలా పరిష్కారం చూపాలన్నారు. అంతకుముందు నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 102 మంది నుంచి అర్జీలను కమిషనర్ స్వీకరించారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండిపోయిన తమ ఈఎండీ, ఎఫ్ఎస్‌డీలను విడుదల చేయాలని జీవీఎంసీ కాంట్రాక్టర్లు వినతిపత్రం అందజేశారు. జైలురోడ్డులో తొలగించిన ఫుడ్‌కోర్టును తిరిగి తెరిపించాలని కమిషనర్‌కు కొందరు వినతిపత్రం అందజేయగా, పనులు జరుగుతున్నాయని, అర్హులైన వారిని సర్వే ద్వారా గుర్తించి రెండు, మూడు నెలల్లో ప్రారంభిస్తామని సమాధానం ఇచ్చారు.

**స్మార్ట్ సిటీ కార్పొరేషన్‌కు జీవీఎంసీ ఆస్తుల నిర్వహణ బాధ్యత?**
**ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని కమిషనర్ విజ్ఞప్తి**
**స్మార్ట్ సిటీ సీఈఓ హోదాలో స్వయంగా ఆమోదం**
**ఆలోచనలు పంచుకునేందుకు ఆసక్తి గల సంస్థలకు ఆహ్వానం**
**బిడ్ దాఖలుకు తుదిగడువు రేపు**
**ఆస్తులు ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర జరుగుతోందంటూ కలెక్టర్‌కు జనసేన మాజీ కార్పొరేటర్ ఫిర్యాదు**

ఆదాయం పెంపు పేరిట జీవీఎంసీకి చెందిన భూములు, భవనాల నిర్వహణ బాధ్యతను గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ అప్పగించేందుకు రంగం సిద్ధమవుతోందనే ప్రచారం జరుగుతోంది. జీవీఎంసీకి చెందిన స్థలాలు, భూములు, భవనాలను ఏ విధంగా వినియోగించుకుంటే ఆదాయం పెరుగుతుందో సూచన చేసేందుకు ఆసక్తి గల సంస్థలు/ఏజెన్సీల నుంచి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ)ను గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఆహ్వానించడ ం దీనికి బలాన్ని చేకూర్చుతోంది. జీవీఎంసీకి చెందిన ఆస్తుల నిర్వహణను చూసుకునేందుకు ప్రత్యేకంగా టౌన్‌ప్లానింగ్ విభాగం పర్యవేక్షణలో పనిచేసే ఎస్టేట్, రెవెన్యూ విభాగాలు ఉన్నాయి. ఆయా విభాగాల్లో అనుభవం కలిగిన ఉన్నతాధికారులు, ఉద్యోగులు ఉన్నారు. అయితే ఆయా స్థలాలు, భూములు, భవనాల ద్వారా జీవీఎంసీకి మరింత ఆదాయం వచ్చే మార్గాలను అన్వేషించాలని కోరుతూ జీవీఎస్‌సీసీఎల్ (గ్రేటర్ విశాఖ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్)కు జీవీఎంసీ కమిషనర్ లేఖ రాశారు. జీవీఎంసీ కమిషనరే జీవీఎస్‌సీసీఎల్‌కు సీఈవోగా ఉంటారు. కమిషనర్‌గా తాను పంపిన ప్రతిపాదనను సీఈఓ హోదాలో ఆమోదించారు. ఈ మేరకు స్మార్ట్ సిటీ కార్పొరేషన్ అధికారులు ఇటీవల ఆర్ఎఫ్‌పీని పిలిచారు. స్థలాలను, భవనాలను ఎలా వినియోగించుకుంటే జీవీఎంసీకి అధిక ఆదాయం వస్తుంది?, అందుకోసం తమకు జీవీఎంసీ లేదా స్మార్ట్‌సిటీ ఎంత చెల్లించాలి?...వంటి వివరాలు సమర్పించేందుకు ఈనెల 15 వరకు గడువు ఇచ్చారు. అయితే ఈ పేరిట జీవీఎంసీ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే ప్రయత్నం జరుగుతోందంటూ జనసేన పార్టీకి చెందిన మాజీ కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ సోమవారం జీవీఎంసీ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌కు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. జీవీఎంసీకి రూ.వేల కోట్ల విలువైన షాపింగ్ కాంప్లెక్స్‌లు, పార్కులు, భూములు ఉన్నాయని, వాటికి సంబంధించిన రికార్డులను కూడా ఆర్ఎఫ్‌పీ దక్కించుకునే సంస్థ/ఏజెన్సీ చేతికి అప్పగించాలని నిబంధన ఉన్నందున అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తంచేశారు. తక్షణం ఆర్ఎఫ్‌పీని రద్దు చేయాలని మూర్తియాదవ్ తన ఫిర్యాదులో కోరారు.

# గంగవరంలో నిర్మిస్తామని పోర్టు నిర్మాణ సమయంలో మత్స్యకారులకు హామీ

**ఇరవై ఏళ్లయినా కార్యరూపం దాల్చని వైనం**
**ఇప్పుడు యారాడ వద్ద నిర్మాణానికి ప్రతిపాదనలు**
**వ్యతిరేకిస్తున్న ఆ గ్రామస్థులు**



**ఏప్రిల్ 13 క్రైమ్ కౌంటర్ న్యూస్):** గంగవరం' పేరు వినగానే పోర్టు నిర్మాణంతో ఉపాధి కోల్పోయిన మత్స్యకారులే గుర్తుకొస్తారు. తుపాకులకు ఎదురొడ్డి పోరాడిన గ్రామస్థులు కళ్ల ముందు కదలాడుతారు. అయితే పోర్టు నిర్మాణం పూర్తిచేసి పదిహేనేళ్లయినా వారికి ఇచ్చిన హామీ ప్రకారం చేపల వేటకు అవసరమైన జెట్టీని నిర్మించలేదు. అక్కడ...ఇక్కడ అంటూ కాలం గడిపేశారు. ఇప్పుడు యారాడలో నిర్మిస్తామని చెబుతున్నారు. దీనిని అక్కడ గ్రామస్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. యారాడను పర్యాటక ప్రాంతంగా ఉంచుతారా?, చేపల విక్రయ కేంద్రంగా మారుస్తారా?...అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

గంగవరం పోర్టు నిర్మాణ సమయంలో అక్కడ చేపల వేటపై ఆధారపడి జీవిస్తున్న దిబ్బపాలెం, గంగవరం తదితర గ్రామాల మత్స్యకారులకు ఒక జెట్టీ నిర్మిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. గంగవరం పోర్టుకు ఎగువన 'మల్ల మారెమ్మ పటాలు' వద్ద జెట్టీ కడతామని అప్పటి పాలకులు హామీ ఇచ్చారు. తరువాత వైసీపీ హయాంలో గంగవరం పోర్టు చేతులు మారింది. పాత యాజమాన్యం నుంచి అదానీ గ్రూపు హస్తగతం చేసుకుంది. అక్కడి నుంచి వారు ఆడిందే ఆటగా సాగుతోంది. పోర్టు సరిహద్దులు ఎప్పటికప్పుడు మారిపోతున్నాయి. పోర్టులో ఉపాధి కల్పించిన మత్స్యకారులను సైతం పూర్తి సెటిల్‌మెంట్ చేసి బయటకు పంపించేసింది. ఇప్పటివరకు మత్స్యకారులకు అవసరమైన జెట్టీని నిర్మించలేదు. దాంతో వారంతా తెల్లవారక ముందే ఆటోలు పట్టుకొని విశాఖపట్నంలోని ఫిషింగ్ హార్బర్‌కు చేరుకుంటున్నారు. అక్కడ ఇంజన్ బోట్లతో సముద్రంలో చేపలవేటకు వెళ్లి ఉపాధి పొందుతున్నారు. ఇలా 60 నుంచి 70 మంది అదే వృత్తిలో కొనసాగుతున్నారు. రోజూ విశాఖపట్నం వెళ్లి రావడం కష్టంగా ఉందని, హామీ ఇచ్చిన జెట్టీని నిర్మిస్తే స్థానికంగానే చేపలవేట సాగిస్తామని వారు స్థానిక ప్రజాప్రతినిధులను చాలా కాలంగా కోరుతున్నారు.

**పదేళ్ల క్రితం అప్పికొండ ఎంపిక**

గంగవరం పోర్టు ప్రైవేటు యాజమాన్యంలో నడుస్తోంది. భవిష్యత్తు అవసరాల కోసం పోర్టును మరింత విస్తరించాలనేది వారి ఆలోచన. అందుకని పోర్టుకు సమీపంలో మత్స్యకారుల జెట్టీ నిర్మాణానికి వారు సుముఖత చూపలేదు. దాంతో దానిని యారాడ వరకు జరుపుకొంటూ వచ్చారు. యారాడలో నిర్మిస్తే తాము కూడా సహకరిస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. దాంతో పదేళ్ల క్రితం యారాడలో ఫిషింగ్ జెట్టీ నిర్మించాలని ప్రతిపాదించారు. దానిని స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు. యారాడలో ఒక్క మత్స్యకారుడూ లేడని, అంతా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నామని, జెట్టీ నిర్మిస్తే గ్రామంలోకి వరద పోటెత్తుందని ఆందోళన చేశారు. దాంతో వెనక్కి తగ్గారు. మండలి బుద్ధప్రసాద్ డిప్యూటీ స్పీకర్‌గా ఉన్నప్పుడు అసెంబ్లీ పిటిషన్ల కమిటీ అధ్యక్షునిగా వ్యవహరించారు. అప్పుడు గాజువాక ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాసరావే ఉన్నారు. 2015 అక్టోబరులో వారు ఈ ప్రాంతాన్ని సందర్శించి, యారాడ జెట్టీ నిర్మాణానికి సాంకేతికంగా సానుకూలం కాదని, అప్పికొండలో సాగరమాల ప్రాజెక్టు కింద నిర్మించాలని నివేదించారు.

**మారిన ప్లాన్**

జెట్టీ నిర్మించాలని ప్రభుత్వ పెద్దలు నిర్ణయించిన మల్ల మారెమ్మ పటాలు, అప్పికొండ రెండూ పోయి ఇప్పుడు యారాడలోనే ఫిషింగ్ జెట్టీ నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. వారం క్రితం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఏపీ మేరీటైమ్ బోర్డు, విశాఖపట్నం పోర్టు, గంగవరం పోర్టు, మత్స్యశాఖ, రెవెన్యూ అధికారులతో పాటు గంగవరం మత్స్యకారులను కూడా తీసుకువెళ్లి యారాడలో పర్యటించారు. యారాడలో సముద్రతీరాన మత్స్యకారుల బోట్లు నిలుపుకోవడానికి వీలుగా సముద్రంలో 'బ్రేక్ వాటర్స్' (అలల తాకిడి లేకుండా రాళ్లతో గట్టు) నిర్మిస్తామని, ఆ తరువాత చేపల ల్యాండింగ్‌కు అవసరమైన జెట్టీ నిర్మిస్తామని ప్రకటించారు. దీనికి అవసరమైన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక (డీపీఆర్)ను జాప్యం లేకుండా తయారుచేయాలని అధికారులను ఆదేశించారు.

యారాడలో ఆందోళన ఎమ్మెల్యే అధికారులను తీసుకొచ్చి, యారాడలోనే జెట్టీ నిర్మిస్తామని ప్రకటించడంతో యారాడ గ్రామస్థులు ఆదివారం గ్రామంలో పెద్ద ర్యాలీ నిర్వహించారు. తమ గ్రామంలో మత్స్యకార కుటుంబాలే లేవని, ఎక్కడి వారికో ఇక్కడ జెట్టీ నిర్మించడం తగదని వ్యతిరేకించారు. జెట్టీ, బ్రేక్ వాటర్స్ నిర్మాణం వల్ల తమ వ్యవసాయం పోతుందని, ఉప్పునీరు వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. యారాడకు పర్యాటక ప్రాంతంగా పేరుందని, దానిని ఆ విధంగానే కొనసాగేలా పర్యాటక అభివృద్ధికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# బత్తలూరులో అగ్ని ప్రమాదం భారీగా గడ్డివాముల దగ్ధం

**ఏప్రిల్ 13 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆళ్లగడ్డ, మండలంలోని బత్తలూరు గ్రామంలో సోమవారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో రైతులు పశుదాణా కింద అమ్ముకోవడానికి నిలువ ఉంచుకొన్న భారీ గడ్డి వాములు అహుతి అయ్యాయి. సుమారు 1.50 కోట్ల మేర ఆస్తి నష్టం జరిగింది. గ్రామంలోని మారెమ్మ గుడి సమీపంలో గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవి, నారపురెడ్డి, చిన్నఓబులేసు, రామలక్ష్మితో పాటు మరో 15 మంది రైతులు సుమారు 1500 ఎకరాల్లో సేకరించిన చొప్పను పెద్ద పెద్ద గడ్డి వాములుగా వేసి ఉంచారు. పశు దాణాగా విక్రయించుకోవాలనుకున్నారు. ఈలోగా దగ్ధమయ్యాయి. మంటలు చెలరేగడంతో గ్రామస్థులు భయాందోళనకు గురై ఇండ్లల్లోంచి బయటికి వచ్చారు.



**లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి**,మండలం లోని ముత్యాలపాడు గ్రామ శివారులో పేకాట శిబిరంపై పోలీసులు దాడి సోమవారం నిర్వహించారు. ఎస్ఐ రాంబాబు తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడి చేసి పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.

వారి వద్ద నుంచి రూ. 13,700 నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లింగసముద్రం మండలంలో పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించాలని ఆయన కోరారు.

# ఆటోలో మర్చిపోయిన బంగారు ఆభరణాలను 24 గంటల్లో మార్కాపురం పోలీసులు గుర్తించి బాధితురాలికి అప్పగించారు



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా....** మార్కాపురంలోని చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల నిమిత్తం బొమ్మనబోయిన జ్యోతి అనే మహిళ పుట్టింటికి వచ్చింది. తిరిగి స్వగ్రామం హనుమంతునిపాడు మండలం మల్లవరం వెళ్లే సందర్భంలో బస్టాండుకు ఆటోలో వెళుతూ చీరలతో పాటు రెండున్నర లక్షలు చేసే బంగారాన్ని మరిచిపోయింది. వెంటనే జ్యోతి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. దీంతో గంటల వ్యవధిలో ఆటోను గుర్తించారు. ఆటోలో ఉన్న సొత్తును సీఐ సుబ్బారావు బాధిత మహిళలకు చీరలతో పాటు బంగారాన్ని కూడా అప్పగించారు....

# కంభం బస్సు స్టాండులో మంచినీటి చలివేంద్రం ప్రారంభం చేసిన ఎమ్మెల్యే ముత్తుముల





**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....** కంభం పట్టణంలోగిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఈరోజు సోమవారం కంభం ఆర్టీసీ బస్టాండ్ వద్ద కంభం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంభం మండలం అధికారులు, పోలీస్ అధికారులు,కంభం పంచాయతీ అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు కేతం.శ్రీనివాసులు, తోట శ్రీనివాసులు, ఆర్టీసీ జిలాని, స్వీట్ రెహమాన్, రజాక్ బాష, రవికుమార్, నలుబుల వెంకటేశ్వర్లు, రావిపాడు కోటయ్య, టీవీ పాండు బాల రంగా రావు, ఉల్లిపాయల షేక్ రహీం, గాచీూ ఖాదర్ వలి, జేడీ బాబు, ఎన్ఆర్ఐ రఫీ, ఖాసిం సాహెబ్, హోటల్ ఫజల్, ఫ్రూట్స్ షేక్ జిలానీ, సయ్యద్. అశ్వక్, షేక్. స్వీట్ షకూర్, హోటల్ అజ్మతుల్ల, స్థానిక వ్యాపారస్తులు, ప్రయాణికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు....

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్




**ఏప్రిల్ 13 క్రైమ్ కౌంటర్ న్యూస్):** కర్నూలు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. సోమవారం ఏపీ నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆవిష్కరించారు. ఈ మెగా జాబ్ మేళా ద్వారా వివిధ 11 ప్రైవేట్ కంపెనీల్లో ఉన్న 650 ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా ఏప్రిల్ 21న ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎమ్మిగనూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించబడుతుంది.

క్రైం కౌంటర్
విజయవాడ

# కొండపల్లి బొమ్మల మేళా -ఇది సాంప్రదాయానికి ప్రతీక గా నిలుస్తుంది..

## 18వ తేదీ నుండి మూడు రోజులపాటు కొండపల్లి బొమ్మల కనులపండుగ..





### -ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా

**ఎన్టీఆర్ జిల్లా,ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 13(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** కొండపల్లి బొమ్మల మేళా ను నిర్వహించానున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.ఇక్కడ స్థానికంగా ఉన్న కొండపల్లి బొమ్మల ఆర్టిసాన్స్ వాళ్ళ కళని, వాళ్ళ పని ని డిస్‌ప్లే చైయాలని అన్నారు. బయట నుంచి కూడా ఎక్కడైతే హస్తకళాకారులు ఉంటారో వాళ్ళని కూడా ఇన్వైట్ చేయడం జరుగుతుంది. అన్నారు మూడు రోజుల్లో డిఫరెంట్ డిఫరెంట్ గా పెట్టుకుంటూ – డిస్కషన్స్, మార్కెట్ లింకేజ్, బ్రాండింగ్, అలాగే ఆన్‌లైన్ మార్కెటింగ్, ఇన్నోవేటివ్ డిజైన్స్ – ఈ రకంగా ముందుకు తీసుకురావడం జరుగుతుంది అన్నారుఇటు ఎగ్జిబిషన్ కమ్ సేల్, ప్లస్ డిస్కషన్ అండ్ మార్కెట్ లింకేజ్, ఇది మెయిన్ ఉద్దేశం. ఇది ఫస్ట్ టైం కాబట్టి ఈసారి జిల్లా యంత్రాంగం నుంచి మనం సపోర్ట్ తీసుకుని ముందుకు వెళ్ధాము. కానీ రానున్న రోజుల్లో కొండపల్లి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ సొసైటీ ఏదైతే ఉ ందో, వాళ్ళు ఈ కార్యక్రమాన్ని ఒక వారసత్వంగా, హెరిటేజ్ గా ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుందిఅన్నారు.

"దీనికి రెవెన్యూ జనరేషన్, అలాగే ప్లానింగ్, ప్రాపర్ ఎగ్జిక్యూషన్, అలాగే పబ్లిసిటీ ఇవన్నీ కూడా ఇవ్వాల్సిఉంటుంది, దాంట్లో మీడియా మిత్రుల భాగస్వామ్యం చాలా అవసరం. ఫైనల్లీ, కొండపల్లి బొమ్మలంటే మీకు తెలుసు – ఆంధ్రప్రదేశ్ కి ఒక గుర్తింపు లాంటిది. ముఖ్యమంత్రి కూడా ఎప్పుడూ అది మన ఐడెంటిటీ, అది మన కల్చర్, అది మన ట్రెడిషన్ అని చెప్తుంటారు. అదే నినాదంతో ఈసారి కొండపల్లి బొమ్మల మేళా ఏదైతే ఉందో దీన్ని పెద్ద ఎత్తున చేయాల్సి ఉంది అన్నారు దీనికి ప్రతి ఒక్కరు, కొండపల్లిలో ఉన్న ఆర్టిసాన్స్ ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి అని అన్నారు.దీనికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

"ఇదే కాకుండా ఏప్రిల్ 18న ట్రెక్కింగ్ కూడా పెట్టుకుంటున్నాం. ఎలాగైతే మన కొండపల్లి కోట ఉందో, అక్కడ కింగ్స్ ట్రైల్ ఉంది – అంటే రాజులు తిరిగే దారి ఉండింది కదా – అక్కడ ట్రెక్కింగ్ కూడా ఆరోజు మార్నింగ్ 6:00 కి స్టార్ట్ చేసుకుంటాం. మార్నింగ్ 6:00 కి పైకి వెళ్లి ట్రెక్కింగ్ చేసి, కొండ అంతా చూసుకుని, కోట అంతా చూసుకుని, మళ్ళీ కిందకి వచ్చి ఇక్కడికి ఉదయం 10:00 నుంచి 11:00 గంటల మధ్యలో కొండపల్లి మేళా కూడా ఇనాగురేట్ చేసుకుంటాం అని అన్నారు.అది మార్నింగ్ ఇనాగురేషన్ ఉంటుంది, స్టాల్స్ ఉ ంటాయి, పబ్లిక్ వచ్చి చూసుకోవచ్చు. అట్లాగే ఈవెనింగ్ కొన్ని కల్చరల్ యాక్టివిటీస్ కూడా ఉంటాయి అన్నారు ఇది

మన జిల్లాలో ఉన్న సాంస్కృతిక కళ ఏదైతే ఉందో అది కూడా డిస్‌ప్లే చేయడం జరుగుతుంది అన్నారు.

"రెండో రోజున కూడా డిస్కషన్స్ – ఈ మార్కెట్ లీడర్స్, ఈ హ్యాండీక్రాఫ్ట్, కార్టూన్ మేకర్స్, ఆన్‌లైన్ కార్టూన్ సిరీస్ ఏదైతే వస్తాయో వీళ్ళని కూడా పిలుస్తున్నాము. వాళ్ళు ఐడియా ఇస్తారు. అలాగే ఇంటర్నెట్ ఎలా వాడుకోవాలి, ఏఐ,అలాగే సోషల్ మీడియా ఎలా వాడుకుంటూ మనం ఈ కొండపల్లి టాయ్స్ మార్కెట్ ని పెంపొందించుకోవాలి,

న్యూ డిజైన్స్ ఏమైతే ఉన్నాయో – ఇది మన నేషనల్ డిజైన్స్ వాళ్ళ దగ్గర నుంచి కూడా, స్కూల్ ఆఫ్ నేషనల్ డిజైన్స్ వాళ్ళ నుంచి కూడా ఇన్విటేషన్ పంపించి వాళ్ళు గైడెన్స్ ఇచ్చేలాగా.. అలాగే కొండపల్లిలో ఉన్న కళాకారులకి ఈ స్కిల్ అప్‌గ్రేడేషన్ ట్రైనింగ్ కి ప్లాన్ చేయడం, అట్లాగే మార్కెటింగ్ ఎలా చేసుకోవాలి, ఓఎన్‌డిసి (ాచీణజ) ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో ఎలా మన బొమ్మల్ని ప్రాజెక్ట్ చేయాలి, ఎలా అమ్మాలి, ప్రైసింగ్ ఏం చేయాలి, ప్యాకింగ్ ఏం చేయాలి, కార్పొరేట్ గిఫ్ట్ ఎలా ఉంటుంది, దాని డిస్క్రిప్షన్ ఎలా ఉండాలి – దాని గురించి ఆలోచించడం చేయాలన్నారు. అలాగే ఇప్పుడు ఏదైతే కొండపల్లి బొమ్మలు చేయడానికి సమస్య ఉందో – ఇది మన తెల్లపోనికి కర్ర దొరకట్లేదని చెప్తున్నారు – దాని గురించి ఏ రకంగా ముందుకు వెళ్ళాలి, ఏదైనా గవర్నమెంట్ నుంచి సప్లై చేయగలమా, సప్లై చేయాలంటే ఏ టర్మ్స్ అండ్ కండిషన్స్ చేయొచ్చు, అలాగే మనం ఏమైనా పెంచగలమా, పెంచాలంటే ఏమేమి సమస్యలు ఉ న్నాయి, ఆ సమస్యలని ఎలా అధిగమించాలి – దీనికి సంబంధించి అంటే ఇది ఒక ఓన్లీ ఫెస్టివల్ సెలబ్రేషన్ లా కాకుండా ఒక డిస్కషన్ ఫోరం లాగా, అంటే ప్రాబ్లం కి సొల్యూషన్ కూడా కనుగొనడానికి ఈ కొండపల్లి మేళా దోహదపడుతుందని నేను ఈ సందర్భంగా భావిస్తున్నాను అన్నారు."ఇప్పుడు కొండపల్లి టాయ్స్ అలాగే కొండపల్లి నివాసితులు ఎవరైతే ఉన్నారో, వీళ్ళకి నా రిక్వెస్ట్ ఏంటంటే – ఇది కేవలం కొండపల్లి కోసమే చేస్తున్న మేళా. కొండపల్లిలో ఉన్న కళని, సంస్కృతిని, ఇక్కడ ఉన్న హస్తకళాకారులని పెంపొందించడానికి, వాళ్ళని ప్రోత్సహించడానికి చేస్తున్నాం కాబట్టి ఇది ఏదో ఒక గవర్నమెంట్ వాళు ళ్ళ చేసుకుంటారు, ఆ సొసైటీ వాళ్ళు చేసుకుంటారు అని కాకుండా ఇది మనమందరం కలిసి సెలబ్రేట్ చేయాలి.

ప్రతి ఒక్క కొండపల్లి నివాసి, నివసిస్తున్న ప్రతి ఒక్కరూ వాళ్ళ ఇంట్లో పండగ రకమైన పండగ ప్రకారంగా ఈ కార్యక్రమం జరపాలి అన్నారు.

"పక్క ఊరి నుంచి, పక్క జిల్లా నుంచి, పక్క రాష్ట్రం నుంచి చుట్టాలు ఉంటే ఈ టైమ్‌లో మీరు పిలిపించాలి ఇక్కడికి. చుట్టాలని ఇన్వైట్ చేసి మీరు ఏమేమి కొండపల్లి బొమ్మలని చేస్తున్నారు, ఏ రకంగా దీన్ని మార్కెట్ చేసుకుంటున్నారు, ఇంకా ఏ రకంగా నెక్స్ట్ జనరేషన్ కి చేరవేస్తున్నారు, దీని సంస్కృతి ఏంటి, దీని ఇంపార్టెన్స్ ఏంటి అనేది వాళ్ళకి తెలియజేయాలి. ఆ మూడు రోజులు ఒక ఫెస్టివల్ లాగా – ఎలాగైతే సంక్రాంతి పండగ, ఉగాది పండగ చేసుకుంటామో అట్లా కొండపల్లి బొమ్మల పండగ మనం చేసుకోవాలి అన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ సన్నద్ధమవ్వాలి అని తెలిపారు.

"ఆ రోజు నేనే స్వయంగా ప్రతి ఇంటింటికి వచ్చి చూస్తాను – ఎవరెవరు సెలబ్రేట్ చేస్తున్నారు, ఎవరెవరు స్వీట్స్ వండిస్తున్నారు ఇంట్లో, ఎవరెవరు చుట్టాలని పిలిపించి పండగ ప్రకారం చేస్తున్నారో చూస్తాం.

ఇదీ ఈ ప్రక్రియ జరగాలి ఎందుకంటే ఇప్పుడు మైసూరు దసరా చూస్తే మైసూరు దసరాలో మైసూరులో ఉన్న ప్రతి ఒక్క రెసిడెన్స్ వాళ్ళు సెలబ్రేట్ చేస్తారు. ప్రతి ఒక్కరూ చుట్టాలని పిలిపించుకుంటారు, మంచి మంచి ఫుడ్ చేసుకుంటారు, సెలబ్రేట్ చేసుకుంటారు. అట్లాగే మనం కోల్‌కతా దసరా చూస్తాం, అలాగే విజయవాడ దసరా చూస్తాం. సో అన్ని దగ్గర ఈ సంస్కృతిని, కళను గుర్తు చేసే ప్రతి కార్యక్రమాన్ని సొసైటీ ఇన్వాల్వ్ అయ్యేలా చేస్తుంది. ప్రతి ఒక్కరూ తన ఓన్ అప్ చేసి 'ఓకే ఇది నా ఇంటి పండగ' లాగా చేసుకుంటారు."

"అలాగే కొండపల్లిది కూడా అటువంటి పండగ సంస్కృతి మనం మొదలుపెట్టాలి. దానికి ఈ సంవత్సరమే ఏప్రిల్ 18 నుంచి మొదలు చేయబోతున్నాం కాబట్టి దయచేసి అందరూ దీనికి ఇన్వాల్వ్ అవ్వండి. ప్రతి ఒక్కరూ ఒక పండగ ప్రకారంగా స్టార్ట్ చేయాలి. మనం ఆ రాష్ట్రానికి, ఆంధ్ర రాష్ట్రానికి అలాగే దేశానికే కొండపల్లి పండగ అనే ఒక పండగని గిఫ్ట్ ఇవ్వబోతున్నాం. దీనికి ప్రతి ఒక్కరూ ఇన్వాల్వ్ అవ్వాలి, ప్రతి ఒక్కరూ ఓన్ అప్ చేయాలి. కొత్త బట్టలు వేసుకోవడం, పిల్లలకి ఫ్యాషన్ షో చేయాలి – ఎందుకంటే ఈ వేదికల మీద అవన్నీ చేస్తాం. పిల్లలకి ఫ్యాషన్ షో, బొమ్మలకి ఫ్యాషన్ షో, బొమ్మలకి పెళ్లి కూడా చేయించొచ్చు, టాయ్స్ మ్యారేజ్, టాయ్స్ పోటీలు – ఇవన్నీ చేయడం అంటే ఇమాజినేషన్ ఈజ్ ద స్కై లిమిట్ అన్నారు."మీరు సజెషన్స్ ఇవ్వండి ఎలా చేయొచ్చు, ఎట్లా చేయొచ్చు. వినూత్నంగా ఉండాలి, కొత్తగా ఉండాలి. ఇది ఫస్ట్ టైమ్ చేస్తున్నాం కాబట్టి క్రిటిసిజం కూడా రావచ్చు, కానీ క్రిటిసిజం – నిర్మాణాత్మక విమర్శలకి ఎప్పుడైనా వెల్కమ్. మనం అన్నీ పర్ఫెక్ట్ అని చెప్పలేము, కొన్ని లోపాలు ఉంటే సవరించుకుంటాం, ముందుకు వెళ్తాము, నేర్చుకుంటాము. కానీ ఈ కొండపల్లి పండగ ఏదైతే ఉందో ఇదైతే మనం ఆపం. ఇది ముందుకు తీసుకెళ్లాలి. దీనికి కొండపల్లిలో ఉన్న వాళ్ళందరూ ఓన్ అప్ చేయాలి. ముఖ్యంగా కొండపల్లి టాయ్స్ మేకర్స్ ఎవరైతే ఉన్నారో ఇది మీ పండగ. సో ఇది బొమ్మల పండగ, మన పండగ, మనం ఓన్ అప్ చేసి దీనొక సంస్కృతిలా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతో ఉంది. దీనికి అందరూ ముందుకు రావాలి అన్నారు.

"బిగినింగ్ ఇది చేస్తున్నాం కాబట్టి ఇక్కడ ఎన్టీఆర్ జిల్లా ఐతేనేంటి, అటు మనకు అమరావతి పక్కనే ఐతేనేంటి, ఈ ప్రాంతం చాలా ఇంపార్టెంట్ ఇప్పుడు. ఇక్కడ చేసే పండగ అంటే కేవలం జిల్లాకో కొండపల్లికో కాదు. ఇది ఒక రాష్ట్ర పండగలాగా అయ్యే అవకాశం కూడా ఎంతో ఉంది కాబట్టి దయచేసి దీన్ని ఓన్ అప్ చేయండి అన్నారు ప్రతి ఒక్కరూ ఇన్వాల్వ్ అయ్యి మీరు గైడెన్స్ ఇస్తూ దీన్ని ముందుకు తీసుకెళ్లడానికి అందరూ సహకరించాలని కోరుకుంటున్నాను అన్నారు.

"ఆ రోజు మనకి కావాల్సింది ఏంటంటే స్టాల్స్ పెడతాం, స్టాల్స్ లో ప్రతి ఒక్కరూ బొమ్మల్ని డిస్‌ప్లే చేయాలి. డిస్‌ప్లే చేసి మంచి మంచి బొమ్మలు డిస్‌ప్లే చేయండి. కొంతమంది చూడటానికి వస్తారు, కొంతమంది కొనుక్కోవడానికి వస్తారు, ఏదానికి వచ్చినా ఇది మన సంస్కృతి మనం ప్రదర్శించడానికి పెడదాం. బయట నుంచి వచ్చే వాళ్ళు ఎవరైనా ఉంటే ఫస్ట్ ఇక్కడి వాళ్ళకి ఇచ్చిన తర్వాతే బయటి వాళ్ళకి ఇస్తాము అన్నారు. తర్వాత ఈసారి ఐతే జిల్లా యంత్రాంగం నుంచి సపోర్ట్ చేస్తున్నాము, చేయబోతున్నాము. కానీ నెక్స్ట్ ఇయర్ నుంచి కొండపల్లి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ సొసైటీ ఏదైతే ఉందో మీరు ఓన్ అప్ చేసుకోవాలి, మీ సొంత రెవెన్యూ తో ఇది చేయాలి అన్నారు.దాని గురించి ఎలా ఉండాలంటే కొండపల్లి బొమ్మ ఫెస్టివల్ అంటే ఇంకా వరల్డ్ వైడ్ ఫేమస్ పీపుల్ ఇక్కడికి వందల వందల సంఖ్యలో వచ్చేలా ఉండాలన్నమాట. ఈ టైప్ కూ తీసుకెళ్లాలంటే కంపల్సరీ మీరు లోకల్స్ అందరూ ఓన్ అప్ చేయాలి. బొమ్మలకి ఇప్పుడే కాంపిటీషన్ పెట్టాము. ఆ కాంపిటీషన్ లో డిజైన్స్ చూస్తే కొత్త కొత్త డిజైన్స్. అవి ఇంకా మనం ముందుకు తీసుకెళ్లి న్యూ జనరేషన్ కి కావాల్సిన డిజైన్స్ చేయడం, దాన్ని వినూత్నంగా తీసుకురావడం, ఆ పెయింటింగ్ లో నేచురల్ పెయింటింగ్ వెళ్ళడం, ఎకో ఫ్రెండ్లీ పెయింటింగ్ వెళ్ళడం, కార్పొరేట్ బాక్సింగ్ వెళ్ళడం – ఈ టైప్ అన్నీ చేసుకుంటే కంపల్సరీగా మార్కెట్ బాగుంటుంది, ఫేమస్ గా ఉంటుంది అన్నారు."కొండపల్లి బొమ్మ ఎంత ఫేమస్ అయితే కొండపల్లి కళాకారులకి అంత ఆదాయం కూడా వస్తుంది కాబట్టి ఇది ఒక బిగినింగ్ పాయింట్ గా తీసుకొని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరుకుంటున్నాను. దీంట్లో మీడియా మిత్రుల భాగస్వామ్యం చాలా ఇంపార్టెంట్. సో దయచేసి దీన్ని పబ్లిక్ కి తెలియజేయండి. ఇది పబ్లిక్లో కి ఎంత వెళుతుంది అంటే – పబ్లిక్ కి దీని గురించి ఏదో ఒకటి జరుగుతా ఉంది అక్కడ, మనం వెళ్లి చూడాలన్న ఉత్సాహం క్రియేట్ చేయాలి. కంపల్సరీ మీకు తెలుసు కొండపల్లి బొమ్మ అయితే అది వరల్డ్ ఫేమస్. ఈవెన్ యునైటెడ్ స్టేట్స్, ఈయూ (జుబతీశీజూఋఱఅ ఖఅఱశీఅ) అంబాసిడర్లు కూడా వచ్చి దీన్ని చూసి వండర్ ఫుల్ అని చెప్పి వెళ్లారన్నమాట. సీఎం, అయితే ఎప్పుడూ కొండపల్లి అంటేనే ఆయన ఒక ఎమోషన్ గా ఫీల్ అవుతారు – 'ఇట్స్ అవర్ అటాచ్‌మెంట్' అని. కాబట్టి దీన్ని ప్రతి ఒక్కరూ ఫీల్ అవ్వాలి, ప్రతి ఒక్కరూ దీన్ని ముందుకు తీసుకెళ్తే కంపల్సరీగా కొండపల్లి బొమ్మ ఫెస్టివల్ ఏదైతే ఉందో ఇది ఫేమస్ అవుతుంది. ఇది ఓన్లీ డిస్ట్రిక్ట్ లో, స్టేట్ లో కాదు వరల్డ్ ఫేమస్ ఫెస్టివల్ అయ్యే ఛాన్సెస్ అన్నీ ఉన్నాయి కాబట్టి దీనికి అందరూ సహకరించాలని కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు, పర్యాటకశాఖ అధికారులు, కొండపల్లి మున్సిపాలిటీ కమిషనర్, కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్, చెన్నుబోయిన చిట్టిబాబు, వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్, జనసేన పార్టీ, బొలిశెట్టి శ్రీకాంత్, చెరుకుమల్లి సురేష్, కౌన్సిలర్లు స్థానిక ప్రజాప్రతినిధులు కొండపల్లి బొమ్మల తయారీదారులు హస్తకళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సాయనాధునిసేవలో ఎమ్మెల్యే వసంత..

**కొండపల్లి బి కాలనీ వద్ద గల షిరిడి సాయిబాబా మందిరం ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే వసంత..**

**కన్నులపండువగా షిర్డిసాయి బాబా వారి మొదటి వార్షికోత్సవం..**

**సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ..**





**ఎన్టీఆర్ జిల్లా,కొండపల్లి మున్సిపాలిటీ,ఏప్రిల్ 13(క్రైం కౌంటర్ బ్యూరో చీఫ్ సల్మాన్):** కొండపల్లి బి.కాలనీలో ఉన్న శ్రీ షిరిడి సాయి బాబా మందిరం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు కన్నులపండువగా జరుగుతున్నాయి.ఈ వేడుకల్లో పాల్గొన్న మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు.బాబా వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలుచేశారు. అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలనిఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు సాదరంగా స్వాగతంపలికిసాయినాథుని చిత్రపటాన్ని, తీర్థప్రసాదాన్ని అందజేశారు.స్థానిక నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక ఐడియా పంటను కాపాడుతుంది

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పడమటి మండలాల్లో టమోటా పంట ప్రాధాన్యత గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. అధిక దిగుబడి కోసం రైతులు ఎప్పటికప్పుడు సరికొత్త ఆలోచనలు చేస్తూనే ఉంటారు. ప్రస్తుత ఎండల నుంచి నారును, మొక్కలను కాపాడుకోవడానికి ఏర్పాటు చేసిన కూలింగ్ నెట్, పేపర్ గ్లాస్‌లు ఆలోచింపజేస్తున్నాయి.

బి.కొత్తకోట, ఏప్రిల్12 వేసవిలో టమోటా నారును బతికించడం, మొక్కలను ఏపుగా పెంచడం అంత సులువైన పనికాదు. ఈ మండు వేసవిలో పంటను కాపాడుకుంటే జూన్, జూలైలో కాయలొస్తాయి. ఆ టైంలో మంచి ధర ఉ ంటుందనే నమ్మకంతో ఎంత కష్టమైనా, ఖర్చయినా వెరవకుండా రైతులు ముందుకు పోతున్నారు.

ఎండ తగలనివ్వని కూలింగ్ నెట్

టమోటా మొక్కలకు అధిక వేడి తగిలితే ఎదుగుదల లోపిస్తుంది. ఆకులు ముడతపడి ముడుగు రోగం, రెమ్మలు పగలకుండా పీలగా తయారవుతాయి. ఎన్ని డ్రిప్పు ఎరువులు వదిలినా చెట్టు గుబురుగా రాదు. సాధారణంగా రైతులు డ్రిప్పు, స్ప్రేయింగ్‌లతోనే ప్రయత్నాలు చేస్తుంటారు. దానికి విరుగుడు అన్నట్లు కూలింగ్ నెట్ అందుబాటులోకి వచ్చింది. నారు నాటిన వెంటనే కట్టెలు నాటించి వాటి మధ్యలో దోమతెరలాంటి ఈ కూలింగ్ వలను అమర్చడం వల్ల మొక్కపై ఎండపడదు. పైగా ఎండపెరిగే కొద్దీ ఈ తెరనుంచి మొక్కకు చలవ వస్తుంది. దీంతో చెట్టు ఎండతాకిడి నుంచి తప్పించుకుని మంచి ఎదుగుదల, దిగుబడి ఇస్తుంది. ఇది ఖర్చుతో కూడిన పద్ధతి కావడంతో రైతులందరూ పాటించలేరు.

కూలింగ్ మల్చింగ్.. పేపర్ గ్లాస్‌లతో రక్షణ

టమోటా సాగుకోసం బెడ్డు తోలగానే ఎరువులు చల్లి మల్చింగ్ పేపరు పరుస్తారు. బెడ్డు తడవగానే మొక్కలు నాటుతారు. వేసవి వేడిని తట్టుకుని మొక్కలు నిలిచేలా కూలింగ్ మల్చింగ్‌పేపర్ అందుబాటులో ఉంది. దీన్ని పరిచి నాటడం వల్ల పేపర్‌పై ఎంత వేడి ఉన్నా లోపల చల్లగా ఉంటుంది. దీంతో మొక్క బాగా ఎదుగుతుంది. అదేవిధంగా పేపర్‌గ్లాస్ విధానం కూడా. మల్చింగ్ పేపర్‌పై టమోటా మొక్క నాటే సమయంలోనే ఒక్కో గ్లాస్‌ను రంధ్రంలో పెట్టి గ్లాస్ మధ్యలో మొక్కను నాటుతారు. దీనివల్ల ఎండ తాకిడికి మల్చింగ్ పేపర్ వేడెక్కినా గ్లాస్ రక్షణగా ఉంటుంది. రెమ్మలు మల్చింగ్‌పై వాలకుండా గ్లాస్ ఆపుతుంది. పేపర్ కింద చేరిన నత్తలు మొక్క కాండాన్ని కొరకడానికి వీలుండదు. దీంతో మొక్క దశలో రక్షణ ఉంటుంది.

# క్రైమ్ కౌంటర్ సినిమా

మంగళవారం 14 ఏప్రిల్ 2026




## ఆ స్టార్ హీరోకు అక్కగా అడిగారు.. చేయనని తేల్చి చెప్పా..

తెలుగు సినిమా ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నటి ఆమని తన కెరీర్‌లోని అనుభవాలను, ఓ స్టార్ హీరో పట్ల తనకున్న అభిమానాన్ని ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. హీరోయిన్‌గా కేవలం పాటలు, రొమాంటిక్ సన్నివేశాలకే పరిమితంకాకుండా, శుభలగ్నం, మిస్టర్ పెళ్ళాం వంటి చిత్రాలలో తాను పోషించిన పాత్రలు ఇప్పటికీ ప్రేక్షకులకు గుర్తుండటం ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. అయితే ఒక నటిగా కొన్ని పాత్రలు చేయలేకపోయాననే, కొన్ని కాంబినేషన్లు కుదరలేదే అనే అసంతృప్తి ప్రతీ నటిలోనూ ఉంటుందని, తనలో కూడా అది ఉందని ఆమని అన్నారు. శ్రీదేవి మీనం కోకిలాలో చేసిన పాత్ర వంటివి, అలాగే రమ్యకృష్ణ బాహుబలిలో చేసిన పాత్ర వంటివి తనకు చేయాలని ఉందని తన కోరికను తెలిపారు.ఆమని తన కెరీర్‌లో సాధించిన విజయాల పట్ల సంతోషం వ్యక్తం చేస్తూనే, ఒక అసంతృప్తి మాత్రం అలాగే మిగిలిపోయిందని చెప్పారు. చిన్నతనం నుంచే మెగాస్టార్ చిరంజీవికి తాను వీరాభిమానినని, ఆయన సినిమా అంటే తనకు పిచ్చి అని, దేవుడిని ఎలా పూజిస్తామో, అలాగ చిరంజీవిని ఆరాధించేదాన్ని అని ఆమె వివరించారు. స్కూలుకు వెళ్లే రోజుల్లోనే రాధ, విజయశాంతి వంటి నటీమణులతో చిరంజీవి నటించిన చిత్రాలు చూసి ఆయనకు అభిమానిగా మారానని ఆమని తెలిపారు. ఆయన పక్కన నటించాలనేది తన చిరకాల స్వప్నమని, పాటల్లో ఊహల్లో ఆయన పక్కన డ్యాన్స్ చేస్తున్నట్లు కలలు కనేదాన్ని అని అన్నారు. ఆమని కల నిజమయ్యే అవకాశం రిక్షావోడు సినిమాతో వచ్చిందని, శుభలగ్నం తర్వాత ఆ సినిమాకు తనను అడిగారని, డేట్స్ కూడా తీసుకున్నారని చెప్పారు. షూటింగ్ ప్రారంభం కావడానికి 15 రోజుల ముందు చిరంజీవితో మాట్లాడడం కూడా జరిగిందని, ఆ సినిమాలో సౌందర్య కూడా ఉండటంతో ఇద్దరూ కలిసి నటించబోతున్నందుకు చాలా ఆనందించారని ఆమె గుర్తుచేసుకున్నారు.అయితే, అనూహ్యంగా దర్శకుడు మారడంతో, కోదండరామిరెడ్డి గారు చేయాల్సిన సినిమా మరో దర్శకుడి చేతుల్లోకి వెళ్లడం, దాంతో తాను కాకుండా నగ్మాను తీసుకున్నారని ఆమని తీవ్ర నిరాశతో వెల్లడించారు. చిరంజీవి పక్కన చేయలేకపోయాననే అనే బాధ తన జీవితంలో రెండుసార్లు మాత్రమే ఏడ్చిన వాటిలో ఒకటి అని తెలిపారు. ఈ అసంతృప్తి జీవితాంతం తనతో ఉండిపోతుందని ఆమని పేర్కొన్నారు. అలాగే, చిరంజీవి నటించిన స్టాలిన్ చిత్రంలో ఆయనకు సోదరి పాత్ర కోసం తనను సంప్రదించారని ఆమని గుర్తు చేసుకున్నారు. మురుగదాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఆ సినిమాకు చాలాసార్లు ఫోన్ చేసినా, తాను ఆ పాత్రను తిరస్కరించానని ఆమె స్పష్టం చేశారు. చిన్నప్పటి నుంచి తన డ్రీమ్ హీరో అయిన చిరంజీవిని తెరపై తమ్ముడు అని పిలవడం తనకు ఇష్టం లేదని, ఊహించుకోవడం కూడా కష్టం అని అన్నారు. అలాంటి గొప్ప నిర్ణయం తీసుకోవడానికి చాలా ధైర్యం కావాలని, అయినప్పటికీ తన అభిమానానికి కట్టుబడి "స్టాలిన్"లో సోదరి పాత్రను ఖుష్బు గారికి వదులుకున్నానని ఆమని వివరించారు.



## ఎండాకాలం టిఫిన్ బదులు ఇది తిని చూడండి..

వేసవిలో ఉదయాన్నే టిఫిన్ బదులు చద్దన్నం తినడం వల్ల శరీరం చలువ చేస్తుందని, ఆరోగ్యానికి ఎంతో మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సాంప్రదాయ పులియబెట్టిన పెరుగు అన్నం కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా, అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా, ఎండలు ఎక్కువైనప్పుడు తరచుగా టిఫిన్ తినాలనిపించదు. అటువంటి సమయంలో చద్దన్నం నోటికి కమ్మగా, పొట్టకు హాయిగా అనిపించి, శరీర వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది.చద్దన్నం తయారు చేసుకోవడం చాలా సులభం. దీనికి రాత్రి మిగిలిన అన్నాన్ని ఉపయోగించవచ్చు. ఒకవేళ అన్నం మిగలకపోతే, కొద్దిగా ఎక్కువ వండుకుంటే సరిపోతుంది. చద్దన్నం తోడు పెట్టడానికి మట్టిపాత్రను ఉపయోగించడం ఉత్తమం. మట్టిపాత్రలు ఆరోగ్యానికి మంచివి, అవి చలువ చేస్తాయి.. ఆహారాన్ని చల్లగా ఉంచుతాయి. ఫ్రిజ్‌లో పెట్టినంత చల్లగా ఉండకపోయినా, ఆహారాన్ని చాలా కాలం పాటు తాజాగా ఉంచుతాయి. మట్టిపాత్రలు అందుబాటులో లేకపోతే స్టీల్ పాత్రలను కూడా ఉపయోగించవచ్చు.

చద్దన్నం తయారీ విధానం ఇలా:

ముందుగా అన్నాన్ని ఒక పాత్రలో వేసి మెత్తగా కలుపుకోవాలి. పాలు పోశాక కలపడం కష్టం కాబట్టి, ముందే బాగా కలుపుకోవడం ముఖ్యం. తరువాత, ఒక పెద్ద గ్లాసు వేడి పాలు పోయాలి. చల్లారిన అన్నం అయితే వేడి పాలు పోయాలి. అన్నం వేడిగా ఉంటే మామూలు పాలు పోసుకోవచ్చు. దీనికి కొద్దిగా (పావు గ్లాసు వరకు) నీళ్లు కలిపి, చివరగా కొద్దిగా పెరుగు (తోడు చుక్క) వేసి బాగా కలపాలి. పెరుగు ఎలా తోడు పెడతామో అదే విధంగా చేయాలి. అయితే తోడు చుక్క మరీ ఎక్కువ వేసుకోకూడదు. ఇలా బాగా కలిపిన తర్వాత, మూత పెట్టి రాత్రంతా అలాగే ఉంచాలి. ఉదయం నాటికి పెరుగు తోడుకున్నట్లు చద్దన్నం సిద్ధంగా ఉంటుంది. మట్టిపాత్రలో తోడు పెట్టడం వల్ల పులుపు రాకుండా చాలా కమ్మగా ఉంటుంది.మట్టిపాత్రల వాడకం చద్దన్నం, అంబలి వంటి ఆహారాలకు చాలా మంచిది. ఎందుకంటే మట్టిపాత్రలకు కనిపించని సూక్ష్మమైన రంధ్రాలు ఉంటాయి. ఈ రంధ్రాల వల్ల ఆక్సిజనేషన్ ప్రక్రియ బాగా జరుగుతుంది, ఇది మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందడానికి సహాయపడుతుంది. ఈ మంచి బ్యాక్టీరియా చద్దన్నాన్ని ప్రోబయోటిక్ ఆహారంగా మారుస్తుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడుతుంది. కొంతమంది దీనిని "తోడన్నం" అని కూడా పిలుస్తారు. గంజి వేసుకునేవారు దబ్బాకు లేదా నిమ్మ ఆకు వేసి కూడా తోడు పెడతారు.



మరుసటి రోజు ఉదయం సిద్ధమైన చద్దన్నాన్ని బాగా కలుపుకొని, రుచికి సరిపడా ఉప్పు కలపాలి. దీన్ని బ్రౌన్ రైస్‌తో కూడా తయారు చేసుకోవచ్చు. చద్దన్నం ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి, నిమ్మకాయ ఊరగాయతో కలిపి తింటే చాలా రుచికరంగా ఉంటుంది. నిమ్మకాయ ఊరగాయ లేకపోతే ఏదైనా ఇతర ఊరగాయతో కూడా తినవచ్చు. ఏమీ లేకపోయినా కూడా ఇది బాగుంటుంది. పిల్లల కోసం కావాలంటే పోపు కూడా పెట్టుకోవచ్చు.. వారు మరింత ఇష్టంగా తింటారు. చద్దన్నం తిన్న తర్వాత లభించే హాయి, సంతృప్తి చెప్పనలవి కానిది. వారానికి ఒక్కసారైనా టిఫిన్ బదులు ఇలాంటి చలువ చేసే, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం వేసవిలో శరీరానికి చాలా మేలు చేస్తుంది.

## పాలు, షుగర్ కాదు దీని తయారీ వెనుక ఉన్న సీక్రెట్ ఇదే



కేవలం సెలబ్రిటీలకే పరిమితం కాకుండా సామాన్యులకు కూడా చేరువైంది ఈ కాఫీ ట్రెండ్. ఇది అందరికీ ఒకే రకమైన ఫలితాలను ఇస్తుందా అంటే లేదనే చెప్పాలి. ఒకవైపు బరువు తగ్గడానికి సహాయపడుతుందని ప్రచారం జరుగుతుంటే, మరోవైపు దీనివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయేమో అన్న అనుమానాలు కూడా వ్యూయర్లలో వ్యక్తమవుతున్నాయి. ఇదంతా బుల్లెట్ కాఫీ గురించే. నిపుణుల సూచనల ప్రకారం ఈ కాఫీ వల్ల కలిగే ప్రయోజనాలు, జాగ్రత్తలను ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.


బుల్లెట్ కాఫీ అంటే..

సాధారణ కాఫీకి భిన్నంగా దీనిని బ్లాక్ కాఫీలో నెయ్యి లేదా వెన్న కలిపి తయారు చేస్తారు. ఇందులో పాలు లేదా చక్కెర అస్సలు వాడరు. ఈ పద్ధతిలో తయారైన కాఫీని తాగడం వల్ల శరీరానికి అధిక మొత్తంలో ఆరోగ్యకరమైన కొవ్వులు అందుతాయి. ఇవి శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను పెంచకుండానే శక్తిని అందిస్తాయి.

బరువు తగ్గడంలో..

బుల్లెట్ కాఫీ తాగడం వల్ల రెండు ప్రధాన ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు వివరిస్తున్నారు. ఇందులో ఉండే ఫ్యాట్స్ కడుపు నిండుగా ఉన్న అనుభూతిని కలిగిస్తాయి. దీనివల్ల మధ్య మధ్యలో చిరుతిళ్లు తినాలనే కోరిక తగ్గుతుంది. ఉదయాన్నే ఈ కాఫీ తాగడం వల్ల మధ్యాహ్నం వరకు ఆకలి వేయదు, ఫలితంగా ఇడ్లీ, దోశ వంటి కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే అల్పాహారం నుండి వచ్చే కేలరీలను మనం తగ్గించుకోవచ్చు.బుల్లెట్ కాఫీ అందరికీ సరిపడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రక్తంలో కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడేవారు దీనికి దూరంగా ఉండటం మంచిది. ఇందులోని అధిక కొవ్వు పదార్థాలు కొలెస్ట్రాల్ స్థాయిలను మరింత పెంచే అవకాశం ఉంది. కాబట్టి, ఏదైనా కొత్త ఆహారపు అలవాటును మొదలుపెట్టే ముందు మీ శరీరతత్వాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం. కేవలం బుల్లెట్ కాఫీ తాగడం వల్లే బరువు తగ్గిపోతామని అనుకోవడం పొరపాటు. ఉదయం ఈ కాఫీ తాగి, సాయంత్రం బజ్జీలు, సమోసాలు తింటే ఎటువంటి ఫలితం ఉండదు. సరైన వ్యాయామం, ప్రోటీన్లు మరియు కూరగాయలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకుంటూ, ఆకలిని అదుపు చేసుకోవడానికి మాత్రమే దీనిని ఒక సాధనంగా వాడుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు దీనిని పాటిస్తేనే ఆశించిన ఫలితాలు అందుతాయి.

## హార్ధిక్ పాండ్యకు లక్షల్లో జరిమానా.. ఎందుకంటే..?



వాంఖడే స్టేడియంలో ఆదివారం జరిగిన పోరులో ముంబై ఇండియన్స్ జట్టు అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. ప్రస్తుత సీజన్‌లో 20వ మ్యాచ్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడిన ముంబై, 22 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. గతేడాది విజేతగా నిలిచిన బెంగళూరు జట్టు అద్భుత ప్రదర్శనతో ఈ సీజన్‌లో తన మూడవ విజయాన్ని నమోదు చేయగా, ముంబైకి ఇది వరుసగా మూడవ పరాజయం. సొంత మైదానంలో ఎదురైన ఈ ఓటమి జట్టు ప్రతిష్టను మసకబార్చింది.కెప్టెన్‌పై బీసీసీఐ కొరడా..

ఈ ఘోర పరాజయం తర్వాత కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు మరో చేదు వార్త అందింది. నిర్ణీత సమయంలో ఓవర్లను పూర్తి చేయడంలో విఫలమైనందుకు (స్లో ఓవర్ రేట్) భారత క్రికెట్ నియంత్రణ మండలి అతనిపై కఠిన చర్యలు తీసుకుంది. ఐపీఎల్ క్రమశిక్షణ నియమావళి ప్రకారం, ఒక మ్యాచ్‌లో ఓవర్ల వేగాన్ని పాటించకపోతే జట్టు కెప్టెనే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ మేరకు హార్దిక్ పాండ్యాకు 12 లక్షల రూపాయల జరిమానా విధిస్తున్నట్లు నిర్వాహకులు అధికారిక ప్రకటన విడుదల చేశారు.

వ్యూహాత్మక తప్పిదాలే కొంపముంచాయా?

కేవలం ఓటమి మాత్రమే కాకుండా, హార్దిక్ తీసుకున్న కొన్ని నిర్ణయాలు కూడా విమర్శలకు దారితీశాయి. అనుభవజ్ఞుడైన బౌలర్ శార్దూల్ ఠాకూర్‌ను పది ఓవర్ల తర్వాత రంగంలోకి దించడంపై క్రీడా విశ్లేషకులు పెదవి విరుస్తున్నారు. శార్దూల్ తన మొదటి ఓవర్‌లోనే వికెట్ తీసి సత్తా చాటినప్పటికీ, అతనికి ఆలస్యంగా బౌలింగ్ ఇవ్వడం వల్ల ప్రత్యర్థి జట్టు భారీ స్కోరు సాధించే అవకాశం లభించింది. సోషల్ మీడియాలో సైతం అభిమానులు హార్దిక్ కెప్టెన్సీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఏమిటీ స్లో ఓవర్ రేట్ నిబంధన? క్రికెట్ నిబంధనల ప్రకారం, పరిమిత ఓవర్ల మ్యాచ్‌ల్లో 20 ఓవర్లను ఒక నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి. ఒకవేళ నిర్ణీత సమయం దాటినప్పటికీ ఓవర్లు పూర్తి కాకపోతే, అది క్రీడా స్ఫూర్తికి విరుద్ధంగా పరిగణిస్తారు. ఆదివారం నాటి మ్యాచ్ ముగియడానికి సాధారణం కంటే ఎక్కువ సమయం పట్టడంతో ప్రేక్షకులు కూడా ఇబ్బంది పడ్డారు. అందుకే తొలి తప్పుగా పరిగణిస్తూ హార్దిక్‌కు ఈ జరిమానా విధించారు.




Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In